షణ్ముఖ SHANMUKHAVELUGU APTEL/2023/89152

# వెలుగు

ప్రతి వార్త వెలుగు వైపు  తెలుగు దినపత్రిక

సంపుటి : 1  సంచిక : 333  ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్  ఆదివారం 19 జనవరి 2025  పేజీలు 8 : వెల 5/-  ఒంగోలు

VOLUME : 01 ISSUE : 333 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Monday 21 October 2024 PAGES : 8 PRICE : 5/-



## పాకిస్థాన్ సీమాంతర ఉగ్రవాదాన్ని ప్రోత్సహించింది

- ఉగ్రవాదాన్ని పెంచి పోషించడం పాకిస్థాన్ పాలిట శాపమైంది
- ఉగ్రవాదం క్రమంగా పాక్ రాజకీయాల్లోకి ప్రవేశిస్తోందన్న జైశంకర్
- సీమాంతర ఉగ్రవాదాన్ని అణిచి వేయాలని భారత్ సహా పలు దేశాలు కోరుతున్నాయని వెల్లడి
- ప్రపంచవేదికపై భారత్ ఓ నమ్మకమైన భాగస్వామి అన్న జైశంకర్

## తెలంగాణతో కలిసి పనిచేసేందుకు
# సింగపూర్ ఆసక్తి



- పలు రంగాలలో భాగస్వామ్యం కోసం ఇరుపక్షాల మధ్య చర్చలు
- సింగపూర్ పర్యావరణ, వాణిజ్య ఇన్‌చార్జ్ మంత్రి గ్రేస్ ఫు హై యిన్‌తో సీఎం, తెలంగాణ రైజింగ్ ప్రతినిధి బృందం భేటీ
- తెలంగాణ రైజింగ్ లక్ష్యాలను సక్సస్ చేయడంలో తెలంగాణతో భాగస్వామ్యం కావడానికి సింగపూర్ మంత్రి గ్రేస్ ఫు హై యిన్ సానుకూలం

సింగపూర్

సింగపూర్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రెండో రోజు పర్యటిస్తున్నారు. ఈ సందర్భంగా సింగపూర్ పర్యావరణ, వాణిజ్య ఇన్‌చార్జ్ మంత్రి గ్రేస్ ఫు హై యిన్‌తో సీఎం, తెలంగాణ రైజింగ్ ప్రతినిధి బృందం భేటీ అయ్యింది. పలు రంగాలలో భాగస్వామ్యం కోసం ఇరుపక్షాల మధ్య చర్చలు జరిగాయి. ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు చర్చల్లో పాల్గొన్నారు. పట్టణ ప్రణాళిక, మౌలిక సదుపాయాలు, నీటి నిర్వహణ, నైపుణ్యాల అభివృద్ధి, క్రీడలు, సెమీ కండక్టర్ల తయారీ, పర్యావరణం మరియు సాంకేతికత రంగాలలో తెలంగాణలో ఉన్న పెట్టుబడి అవకాశాలను సీఎం రేవంత్, మంత్రి శ్రీధర్ బాబు వివరించారు. తెలంగాణ రైజింగ్ లక్ష్యాలను సక్సస్ చేయడంలో తెలంగాణతో భాగస్వామ్యం కావడానికి సింగపూర్ - మిగతా3లో



### ఢిల్లీ ప్రజలు అమాయకులు కాదు..
## రేవంత్ అబద్ధాలను నమ్మరు

- కులగణనతో రేషన్ కార్డులకు ఎందుకు ముడిపెట్టారు
- కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నించిన హరీశ్‌రావు
- రేషన్ కార్డుల ఎంపిక గ్రామాల్లోనే జరగాలని డిమాండ్
- ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకున్న వారికి రేషన్ కార్డులు ఇవ్వరా?
- ఎకరంలోపు భూమి ఉన్నవారికి కూడా ఆత్మీయ భరోసా ఇవ్వాలి
- తెలంగాణలో అన్ని హామీలు అమలు చేశామని.. ఢిల్లీకి వెళ్లి సీఎం రేవంత్ రెడ్డి గొప్పలు చెబుతున్నాడు

హైదరాబాద్

కాంగ్రెస్ ప్రభుత్వ తీరుపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు తీవ్ర విమర్శలు గుప్పించారు. రాష్ట్రంలో జనవరి 26 నుంచి కొత్తగా పలు సంక్షేమ పథకాలు ప్రారంభిస్తామని చెబుతున్న ప్రభుత్వ తీరు చూస్తే పేదలకు సంక్షేమ పథకాలు ఎలా అందించాలనే దాని కంటే కోతలు ఎలా పెట్టాలనే చూస్తున్నట్లుందని అన్నారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో హరీశ్‌రావు మీడియాతో మాట్లాడుతూ.. రేవంత్ రెడ్డి అందరికి పరమాన్నం అని చెప్పి, అధికారంలోకి రాగానే పంగ నామాలు - మిగతా3లో


## త్వరలోనే రాష్ట్రానికి
# కొత్త అధ్యక్షుడు

- బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడికి ఆరెస్సెస్ నేపథ్యం ఉండాలనే నిబంధన లేదు: కిషన్ రెడ్డి
- మండల కమిటీల్లో సగం అధ్యక్ష బాధ్యతలు బీసీలకే ఇచ్చామని వెల్లడి
- ఉచితాలు వద్దని బీజేపీ ఎప్పుడూ చెప్పలేదని వ్యాఖ్య
- ఇది కొత్తదేం కాదు... ఆ చట్టానికే కాంగ్రెస్ ప్రభుత్వం హైడ్రా అని పేరు పెట్టింది
- చెరువుల ఆక్రమణను అరికట్టే చట్టం గతంలోనూ ఉందన్న కిషన్ రెడ్డి



హైదరాబాద్

వారం రోజుల తర్వాత తెలంగాణ రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడిని ఎన్నుకుంటారని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. రాష్ట్ర అధ్యక్షుడికి ఆరెస్సెస్ నేపథ్యం ఉండాలనే నిబంధన లేదని చెప్పారు. హైదరాబాద్ లోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడిని ఏకగ్రీవంగా ఎన్నుకుంటామని కిషన్ రెడ్డి చెప్పారు. బూత్ కమిటీలు, మండల కమిటీలు, కొత్త సభ్యత్వాలు పూర్తయ్యాయని తెలిపారు. - మిగతా3లో




### వినీలాకాశంలో ఆవిష్కృతమవనున్న
## అద్భుత దృశ్యం!

- ఈ నెల 22 నుంచి ఒకే వరుసలోకి ఆరు గ్రహాలు!
- గ్రహాలు ఒకేవరుసలో చాలా అరుదుగా కనిపిస్తాయి
- ఈ దృగ్విషయాన్ని ప్లానెటరీ అలైన్‌మెంట్, పరేడ్ ఆఫ్ ప్లానెట్స్‌గా పిలుస్తుంటారు
- వాస్తవానికి గ్రహాలకు మధ్య భారీగానే దూరం ఉంటాయి

# రాష్ట్రంలో కొత్త డిపోలు

- ప్రస్తుతమున్న 97 డిపోలు బస్ స్టేషన్ల అభివృద్ధికి ప్రభుత్వం చర్యలు
- మహాలక్ష్మి పథకం వల్ల ఆర్టీసీ బస్సుల్లో రద్దీ పెరిగింది
- అందుకు అనుగుణంగా కొత్త బస్ స్టేషన్ల నిర్మాణంతో పాటు ఉన్నవాటిని విస్తరిస్తాం
- రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్



హైదరాబాద్

రాష్ట్రంలో కొత్త డిపోల ఏర్పాటుతో పాటు ప్రస్తుతమున్న 97 డిపోలు - బస్ స్టేషన్ల అభివృద్ధికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. హైదరాబాద్ బస్ భవన్‌లో శనివారం ఆర్టీసీ బోర్డు సమావేశమైంది. కొత్త డిపోలు, బస్ స్టేషన్ లకు సంబంధించి కీలక నిర్ణయాలు తీసుకుంది. మహాలక్ష్మి పథకం వల్ల ఆర్టీసీ బస్సుల్లో రద్దీ పెరిగిందని.. అందుకు అనుగుణంగా కొత్త బస్ స్టేషన్ల నిర్మాణంతో పాటు ఉన్నవాటిని విస్తరిస్తామని స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రజలకు రవాణాపరమైన ఇబ్బందులు తలెత్తకుండా ఒకవైపు కొత్త బస్సులను కొనుగోలు చేస్తూనే.. మౌలిక - మిగతా3లో



## కేజ్రీవాల్‌పై దాడి భగ్గుమన్న ఆప్

- బీజేపీ–ఆమ్ ఆద్మీ పార్టీల మాటల యుద్ధం
- ఎన్నికల ప్రచారం సమయంలో రాళ్ల దాడి
- ఓటమి భయంతో బీజేపీ తమ ప్రచారాన్ని అడ్డుకునే ప్రయత్నం చేస్తోందన్న ఆమ్ ఆద్మీ
- కేజ్రీవాల్ కాన్వాయ్ ఇద్దరు వ్యక్తులను ఢీకొట్టిందన్న బీజేపీ

## ఉల్లి ధరలకు రెక్కలు

- కోయకుండానే కన్నీళ్లు వస్తున్నాయి..
- నిన్న, మొన్నటి దాకా రూ.70 ఉన్న కేజీ ధర కిలో రూ.100



## ఢిల్లీ ప్రజలు అమాయకులు కాదు..

# రేవంత్ అబద్ధాలను నమ్మరు

-మొదటిపేజీ తరువాయి

పెడుతున్నడని మండిపడ్డారు. ఆరు గ్యారెంటీల్లో మొదటి హామీ మహాలక్ష్మి అమలు కాలేదని.. చివరి హామీ చేయూతకు దిక్కు లేదని హరీశ్రావు విమర్శించారు. మధ్యలో ఉన్న అన్ని హామీలదీ దాదాపు అదే పరిస్థితి అని.. అన్నింట్లో కోతల విధింపే అని అన్నారు. దేవుళ్ల మీద ఒట్లు పెట్టి మోసం చేసింది చాలదన్నట్లుగా.. జనవరి 26 రాజ్యాంగం అమలు లోకి వచ్చిన రోజున ప్రారంభించే కార్యక్రమాల్లోనూ ప్రజలను మోసం చేస్తున్నారని విమర్శించారు. ఇది చాలా దుర్మార్గమని మండిపడ్డారు. ప్రజలు తీవ్ర ఆగ్రహ ఆవేశాలతో ఉన్నారని అన్నారు. పాపం రేవంత్ రెడ్డిది అయితే.. శాపం అధికారులకా అని ప్రశ్నించారు.

రేషన్ కార్డుల విషయంలో రేవంత్ రెడ్డికి బహిరంగ లేఖ రాస్తున్నామని హరీశ్రావు తెలిపారు. రేషన్ కార్డుల ఎంపిక గ్రామాల్లోనే జరగాలని డిమాండ్ చేశారు. కులగణన సర్వేకు రేషన్ కార్డులకు ఎందుకు ముడిపెట్టారని ప్రశ్నించారు. ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకున్న వారికి రేషన్ కార్డులు ఇవ్వరా అని నిలదీశారు. కుల గణన సర్వేను బేస్ చేసుకొని, ఆ లిస్టును మాత్రమే ప్రింట్ తీసి గ్రామాలకు పంపించారని అన్నారు. ఆన్ లైన్లో మీ సేవలో కొన్ని లక్షల మంది దరఖాస్తులు చేసుకున్నారని గుర్తుచేశారు. ప్రజా పాలన సమయంలోనూ దరఖాస్తులు చేశారని తెలిపారు. ఆ దరఖాస్తులు అన్నింటినీ చెత్తబుట్టలో వేశారని అన్నారు. ప్రజాపాలనలో 11లక్షల దరఖాస్తులు వస్తే ఎందుకు పరిశీలించడం లేదని ప్రశ్నించారు. మీ సేవ ద్వారా దరఖాస్తు చేసుకున్న దరఖాస్తులను ఎందుకు పరిశీలించడం లేదని నిలదీశారు. కుల గణన సర్వే చేసేటప్పుడు ఇది ఆప్షనల్ మాత్రమే.. బలవంతం లేదని.. ఇష్టం ఉన్న వారు మాత్రమే పాల్గొనవచ్చని చెప్పారు కదా అని ప్రశ్నించారు. ఇప్పుడు మాత్రం దాన్ని బేస్ చేసుకొని అర్హులకు రేషన్ కార్డులు రాకుండా కోతలు పెడుతున్నరని మండిపడ్డారు..

తన సిద్దిపేట నియోజకవర్గం నంగునూరులో, గట్ల మల్యాల గ్రామంలో 110 మంది ప్రజాపాలనలో దరఖాస్తు పెట్టారని.. లిస్టులో 40 మంది పేర్లు మాత్రమే ఉన్నాయని హరీశ్రావు తెలిపారు. అధికారులను అడిగితే హైదరాబాద్ నుంచి పేర్లు వచ్చాయి. మాకేం తెల్వదని అంటున్నారని పేర్కొన్నారు. ఈవిషయంలో రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు ఆందోళనలో ఉన్నరని అన్నారు. రేషన్ కార్డుల విషయంలో తమపై ప్రభుత్వం బురద జల్లే ప్రయత్నం చేస్తుందని మండిపడ్డారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో 6,47,479 రేషన్ కార్డులును ఇచ్చామని తెలిపారు. 20,69,033 మంది లబ్ధిదారులు అదనంగా రేషన్ ఇచ్చినమని చెప్పారు. నిరుపేదలకు రేషన్ కార్డులు ఇవ్వాలని కేసీఆర్ మానవతా దృక్పథంతో ఆలోచించి.. ఆదాయ పరిమితిని సడలించారని తెలిపారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో ఆదాయ పరిమితి గ్రామీణంలో 60వేలు, పట్టణంలో 75వేలు ఉంటే, దాన్ని గ్రామీణంలో లక్షా 50వేలకు, పట్టణంలో 2.50 లక్షలకు పెంచారని చెప్పారు. అంగన్ వాడీలు, ఆశాలు, ప్రైవేటు, ఔట్ సోర్సింగ్, కాంట్రాక్టు, పేద వర్గాలకు లాభం జరగాలని నిర్ణయం తీసుకున్నరని పేర్కొన్నారు. ఎక్కువ మందికి ఇవ్వాలనే ఆలోచన మాది.. ఎక్కువ మందికి కోత పెట్టే ఆలోచన మీది అని విమర్శించారు.

గడిచిన పదేళ్లలో ద్రవ్యోల్బణం ప్రతి సంవత్సరానికి సగటున 5.42 శాతం ఉందని.. పదేండ్లకు గానూ సుమారు 69.60 శాతం ద్రవ్యోల్బణం రికార్డు అయినట్లుగా %ాజుజణ డ ఔశీతీశ్రీస ధ్ఖుఅ% స్పష్టం చేసిందని హరీశ్రావు తెలిపారు. దీని ప్రకారం, 1.7 రెట్లు ధరలు పెరుగుదల నమోదైందని



చెప్పారు. గ్రామీణ ప్రాంతాల్లో లక్షా 50వేల ఆదాయ పరిమితిని, ద్రవ్యోల్బణం ప్రకారం గుణిస్తే 2.55లక్షలు అని తేలుతుంది. అంటే ఆనాటి లక్షా 50వేలు, ఈ నాటి 2.55లక్షలతో సమానమని వివరించారు. అదే విధంగా పట్టణ ప్రాంత 2 లక్షల ఆదాయ పరిమితిని, ద్రవ్యోల్బణం ప్రకారం గుణిస్తే 3.40లక్షలు అని తేలుతుంది. అంటే ఆనాటి లక్షల ఆదాయం, నేటి 3.40లక్షలకు సమానమని తెలిపారు. పెరిగిన ద్రవ్యోల్బణాన్ని అనుసరించి రేషన్ కార్డుల కోసం కుటుంబ ఆదాయ పరిమితిని గ్రామీణ ప్రాంతాల్లో 2.55లక్షలుగా, పట్టణ ప్రాంతాల్లో 3.40లక్షలుగా సవరించి పెంచాలని, తద్వారా పేదలందరికీ లబ్ధి చేకూరే విధంగా చూడాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

అభయహస్తం మేనిఫెస్టోలో రేషన్ కార్డులపై సన్నబియ్యం సరఫరా చేస్తామని చెప్పి, అధికారంలోకి వచ్చి 400 రోజులు గడుస్తున్నా అతీగతీ లేదని హరీశ్రావు విమర్శించారు. మేనిఫెస్టోలో మేము పెట్టక పోయినప్పటికీ రేషన్ కార్డు ద్వారా కుటుంబంలోని ఒక్కో వ్యక్తికి ఇచ్చే బియ్యాన్ని 4కేజీల నుంచి 6కేజీలకు పెంచామని తెలిపారు. కుటుంబానికి 20కేజీలే ఉన్న పరిమితిని ఎత్తివేసి, ఎంతమంది ఉంటే అంత మందికి ఒక్కొక్కరికి 6 కేజీలు ఇచ్చామని పేర్కొన్నారు. బీఆర్ఎస్ మేనిఫెస్టోలో పెట్టకపోయినా తెలంగాణ ఏర్పడిన ఆరు నెలల్లోనే 1.1.2015 నుంచి మధ్యాహ్న భోజనం, గురుకులాలు, హాస్టళ్లకు సన్న బియ్యం సరఫరా చేశామన్నారు. ప్రతి ఏటా రెండు లక్షల 60 వేల మెట్రిక్ టన్నుల బియ్యం సరఫరా చేసి, సన్న బియ్యంతో విద్యార్థులకు అన్నం పెట్టామన్నారు. పది సంవత్సరాల క్రితం ఉన్న నిబంధనలో ఎలాంటి మార్పులు చేయకుండా, అవే నిబంధనలతో కొనసాగించడం వల్ల ఎన్నో కుటుంబాలు రేషన్ కార్డు అర్హత కోల్పోతున్నాయని హరీశ్రావు ఆవేదన వ్యక్తం చేశారు. ఉదాహరణకు 2014లో అంగన్ వాడీల వేతనం రూ.4200 ఉండేది. కేసీఆర్ ప్రభుత్వం మూడు దఫాలుగా పెంచి వారి వేతనాన్ని రూ. 13,650కి చేర్చిందని అన్నారు. 2014లో వీరి వార్షికాదాయం 50,400 ఉండగా, పెరిగిన వేతనం ప్రకారం ఇప్పుడు వారి వార్షికాదాయం రూ. 1,63,800. రేషన్ కార్డుల జారీలో 2014 నిబంధనలను అనుసరిస్తే గ్రామీణ ప్రాంతాల్లో ఉండే ప్రతీ అంగన్ వాడీకి రేషన్ కార్డులు రానట్లే అని వివరించారు. అదే విధంగా ఆశాలు, కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు, చిరు ఉద్యోగులకు మీ ప్రభుత్వ అశాస్త్రీయ నిబంధనల వల్ల రేషన్ కార్డులు రాని దుస్థితి నెలకొందని అన్నారు. పేదలను రేషన్ కార్డులకు దూరం చేసే కుట్ర కాంగ్రెస్ చేస్తున్నదని హరీశ్రావు మండిపడ్డారు. పెరిగిన ధరలకు అనుగుణంగా అర్హత పరిమితిని పెంచి పేదలకు లాభం చేయాలని డిమాండ్ చేశారు. 28వ తేదీ నుంచి గ్రామ సభల్లో రేషన్ కార్డుల గురించి ప్రశ్నించాలని.. ప్రభుత్వాన్ని నిలదీయాలని పిలుపునిచ్చారు. అర్హులకు రేషన్ కార్డులు వచ్చే దాకా బీఆర్ఎస్ పోరాటం చేస్తుందని స్పష్టం చేశారు. మళ్లీ దరఖాస్తులు పెట్టాలని అంటున్నారని.. ఏడాది కిందట పెట్టిన దరఖాస్తుల పరిస్థితి ఏంటని నిలదీశారు. షరతులు లేకుండా మీ సేవ, ప్రజాపాలన, కుటుంబ సర్వే దరఖాస్తులను పరిగణనలోకి తీసుకుని అందరికీ రేషన్ కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

### ఎకరంలోపు భూమి ఉన్నవారికి కూడా ఆత్మీయ భరోసా ఇవ్వాలి..

వ్యవసాయ కూలీలకు భరోసా ఇచ్చే విషయంలో ప్రభుత్వం కోతలు విధించడం దుర్మార్గమని బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్రావు మండిపడ్డారు. ఎన్నికల మేనిఫెస్టోలో వ్యవసాయ కూలీలు అందరికీ ఏడాదికి 12వేలు ఇస్తాం అన్నారని గుర్తుచేశారు. ఇప్పుడేమో అందుకు విరుద్ధంగా ప్రవర్తిస్తున్నారని మండిపడ్డారు. కూలీలు గ్రామాల్లో ఉంటే.. గ్రామాల్లో దరఖాస్తులే తీసుకోలేదని అన్నారు.

హైదరాబాద్లోని తెలంగాణ భవన్లో హరీశ్రావు మీడియాతో మాట్లాడుతూ.. ఉపాధి హామీలో 52లక్షల మంది కార్డులు, 1.4కోట్ల మంది కూలీలు ఉన్నారని తెలిపారు. 20 రోజులు పని చేసే వారికే అని నిబంధనలు పెట్టి, అర్హులను 25 లక్షలకు కుదించారని ఆరోపించారు. ధరణిలో పెట్టి ఆ 25లక్షల్లో గుంట భూమి ఉన్నా ఇచ్చేది లేదని అర్హుల సంఖ్యను ఆరు లక్షలకు కుదించారని తెలిపారు. కోటి మంది వ్యవసాయం కూలీలు ఉంటే, ఆరు లక్షల మందికి మాత్రమే ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఇస్తామంటున్నారని.. ఇదేం న్యాయమని ప్రశ్నించారు. వ్యవసాయ కూలీలను నిర్ణయించాల్సింది గ్రామాల్లో అని తెలిపారు. ఎవరు కూలీకి పోతున్నారో.. ఎవరు పోవట్లేదో గ్రామాల్లో అడగాలని.. అంతేగానీ కంప్యూటర్ డేటా ఆధారంగా కోతలు విధించడం దుర్మార్గమని మండిపడ్డారు. 94 శాతం మందికి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఎగ్గొట్టి, ఆరు శాతం మందికి ఇస్తామంటే.. అది ఎగ్గొట్టడమే కదా అని ప్రశ్నించారు. వ్యవసాయ కూలీలకు భరోసా ఇవ్వడానికి ఈజీఎస్ నిబంధన ఎందుకు అని హరీశ్రావు ప్రశ్నించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీల్లోనే ఎక్కువ మంది కూలీలు ఉంటారని తెలిపారు. దళిత, గిరిజన, బీసీల నోళ్లు కొట్టడానికి చేతులు ఎట్లా వచ్చాయని మండిపడ్డారు.

అప్పు కట్టాలని వేధిస్తే ఆదిలాబాద్ జిల్లా బేల మండలం సైదాపూర్ గ్రామానికి చెందిన రైతు బ్యాంకులోనే పురుగుల మందు తాగి చనిపోయిండని హరీశ్రావు తెలిపారు. రుణమాఫీ అయిపోతే ఈ రైతు ఎందుకు ఆత్మహత్య చేసుకున్నాడని ప్రశ్నించారు. ఈ రైతును చంపింది ముమ్మాటికి కాంగ్రెస్ పార్టీనే అని ఆరోపించారు. రుణమాఫీ అయిపోయిందని రేవంత్ రెడ్డి అంటున్నాడని తెలిపారు. రుణమాఫీ విషయంలో రేవంత్ మోసం వల్లే రైతు చనిపోయాడని అన్నారు. రుణమాఫీ, రైతు భరోసా, పంట బోనస్ ఇలా అన్ని విషయాల్లో రైతులను రేవంత్ రెడ్డి తీవ్రంగా మోసం చేశాడని విమర్శించారు. ఇప్పుడు రేషన్ కార్డులు ఇవ్వకుండా పేదల ఉసురు పోసుకుంటున్నాడని ధ్వజమెత్తారు. ఆత్మహత్య చేసుకున్న రైతుకు 10లక్షలు ఎక్స్ గ్రేషియా ఇవ్వాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ పార్టీ తరఫున ఆ రైతు కుటుంబాన్ని పరామర్శించి ఆర్థికంగా ఆదుకుంటామని స్పష్టం చేశారు. సెంటు భూమి ఉన్నా కూడా కూలీలకు రైతు భరోసా ఇవ్వమని కాంగ్రెస్ ప్రభుత్వం చెబుతుందని హరీశ్రావు అన్నారు. మీరిచ్చే భరోసా ద్వారా వారికి రూ.750 వస్తుంది.. దాని కోసం ఏటా ఇవ్వాల్సిన రూ.12వేలు ఎగ్గొడతామంటే ఎట్లా అని ప్రశ్నించారు. ఎకరం లోపు వ్యవసాయ భూమి ఉన్నవారికి కూడా ఆత్మీయ భరోసా ఇవ్వాలని డిమాండ్ చేశారు.

# దీపాదాస్ మున్షీ తప్పిస్తారని ప్రచారం

కింది మీద పడి పదేళ్ల తర్వాత పార్టీ పవర్లోకి వచ్చింది. వన్ ఈయర్ పాలన కూడా కంప్లీట్ అయింది. అయినా పార్టీ పరంగా ఏదో లోటు ఉందని భావిస్తోందట హస్తం పార్టీ హైకమాండ్. పార్టీలో ప్రక్షాళన చేయాలని ఫిక్స్ అయ్యారట. కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ నుంచే మార్పులు, చేర్పులు మొదలు పెడుతారని చర్చ జరుగుతోంది. త్వరలోనే టీపీసీసీ పూర్తిస్థాయి కార్యవర్గ ఏర్పాటు చేస్తారట. అంత కంటే ముందే ఏఐసీసీ ఇంచార్జ దీపా దాస్ మున్షిని తప్పిస్తారన్న టాక్ వినిపిస్తోంది.తెలంగాణలో కాంగ్రెస్ పార్టీకి అధికారంలోకి వచ్చి ఏడాది అయిపోయింది. పీసీసీ చీఫ్గా మహేశ్ కుమార్ గౌడ్ పదవీ బాధ్యతలు చేపట్టి కూడా 4 నెలలు దాటిపోయింది. అయినా ఇప్పటివరకు పీసీసీ కొత్త కార్యవర్గాన్ని ఏర్పాటు చేయలేదు. గతంలో పీసీసీ చీఫ్గా రేవంత్ రెడ్డి ఉన్నప్పుడు నియమించిన పాత కార్యవర్గమే కొనసాగుతూ వస్తోంది. రాష్ట్ర కాంగ్రెస్కు కొత్త కార్యవర్గాన్ని ఏర్పాటు చేయాలని సీఎం రేవంత్ రెడ్డి, పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ప్రయత్నించినప్పటికీ అధిష్టానం నుంచి గ్రీన్సిగ్నల్ రాలేదట. దీంతో పార్టీ పదవులపై ఆశలు పెట్టుకున్న ఆశావహులంతా ఇంకెప్పుడు ఢిల్లీ పెద్దల నుంచి అనుమతి లభిస్తుందా అని ఆశగా ఎదురు చూస్తున్నారట.ఇటీవల ఢిల్లీలో జరిగిన కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశం తర్వాత దేశవ్యాప్తంగా పార్టీని పూర్తిస్థాయిలో ప్రక్షాళన చేయాలని నిర్ణయించిందట హైకమాండ్. సంస్థాగతంగా పార్టీని బలోపేతం చేయడంపై దృష్టిపెట్టిన అధిష్టానం పెద్దలు..ముందుగా చాలా రాష్ట్రాల పార్టీ వ్యవహారాల ఇంచార్జ్లు, ప్రధాన కార్యదర్శులను మార్చాలని నిర్ణయం తీసుకున్నట్టు తెలుస్తోంది. ఈ క్రమంలోనే తెలంగాణలో కూడా త్వరలోనే భారీ మార్పులు, చేర్పులు ఉంటాయనే సంకేతాలు ఇచ్చారట. అయితే పీసీసీ ప్రక్షాళన కంటే ముందు తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాల ఇంచార్జ దీపా దాస్ మున్షీని మార్చాలని అధిష్టానం



భావిస్తున్నట్లు టాక్.దీపా దాస్ మున్షీని తప్పించాలని ఢిల్లీ పెద్దలు నిర్ణయించడానికి చాలా కారణాలు ఉన్నాయని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. చాలామంది తెలంగాణ కాంగ్రెస్ నేతలు రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ దీపా దాస్మున్షీ వైఖరిపై అసంతృప్తితో ఉన్నారట. అధికార పార్టీకి ఇంచార్జ్గా ఉన్న దీపా దాస్ మున్షి వ్యవహరించే తీరు ఇది కాదన్నది మెజార్టీ నేతల అభిప్రాయంగా తెలుస్తోంది.పార్టీని, ప్రభుత్వాన్ని సమన్వయం చేయడంలో ఆమె ఫెయిల్ అయ్యారని భావిస్తున్నారట నేతలు. ఎన్నికల సమయంలో కొంతమందికి పట్టుబట్టి టికెట్లు ఇప్పించారని, ఇప్పుడు కూడా మంత్రివర్గ విస్తరణ నేపథ్యంలో తనకు నచ్చిన కొన్ని పేర్లను తెర మీదకి తెస్తున్నారంటూ సీనియర్ నేతలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారట. పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి లాంటి వారు ఈ విషయాన్ని బహిరంగంగానే చెప్పేయడం పార్టీలో చర్చనీయాంశమైంది.పార్టీలో సీనియర్లను ఏ మాత్రం పట్టించుకోకుండా..దీపా దాస్ మున్షి తనకంటూ ఓ వర్గాన్ని ఏర్పాటు చేసుకున్నారని పార్టీ వర్గాలు చెప్పుకుంటున్నాయి.

మరోవైపు సీఎం రేవంత్రెడ్డి సహా, మంత్రులు, ప్రభుత్వంలో కీలకంగా ఉన్నవారితో దీపాదాస్కు ఏ మాత్రం కోఆర్డినేషన్ లేదని అంటున్నారు. అందుకే ప్రభుత్వానికి, పార్టీకి మధ్య సమన్వయం లోపించిందని నేతలు వాపోతున్నారు. ఈ విషయాలన్నీ నేతలు వరుసగా అధిష్టానం దృష్టికి తీసుకెళ్లడంతో ఢిల్లీ పెద్దలు కూడా దీపాదాస్ తీరుపై నివేదిక తెప్పించుకున్నారని తెలుస్తోంది.అందులో భాగంగానే మొన్న గాంధీభవన్లో జరిగిన పీసీసీ రాజకీయ వ్యవహారాల కమిటీ సమావేశానికి ఏఐసీసీ జాతీయ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ ప్రత్యేకంగా హాజరయ్యారని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. మొత్తానికి పార్టీ వ్యవహారాల ఇంచార్జ దీపాదాస్ మున్షీని తప్పించి..తెలంగాణ కాంగ్రెస్లో ప్రక్షాళన మొదలుపెడుతామని ఢిల్లీ నుంచి సంకేతాలు వస్తున్నట్లు చెబుతున్నారు. దీంతో త్వరలోనే పీసీసీ కార్యవర్గాన్ని ఏర్పాటు చేస్తారని..ఆశల పల్లకిలో ఉన్నారు ఆశావహులు. అయితే దీపాదాస్ మున్షిని తప్పిస్తారా ఒకవేళ తప్పిస్తే ఇంచార్జ్గా రాబోయే నేత ఎవరనేది ఆసక్తిరేపుతోంది.

## తెలంగాణతో కలిసి పనిచేసేందుకు సింగపూర్ ఆసక్తి

-మొదటిపేజీ తరువాయి

మంత్రి గ్రేస్ ఫు హై యిన్ సానుకూలంగా స్పందించారు. నెట్ జీరో ఫ్యూచర్ సిటీ, మూసీ రివర్, పునరుజ్జీవన ప్రాజెక్ట్, నీటి నిర్వహణ తెలంగాణ ప్రణాళికలపై కలిసి పనిచేయడానికి సింగపూర్ మంత్రి ఆసక్తి చూపారు.

### రౌండ్ టేబుల్ మీటింగ్..

అలాగే.. సింగపూర్ సెమీ కండక్టర్ ఇండస్ట్రీ అసోసియేషన్తో తెలంగాణ ఐటీ ఇండస్ట్రీ మినిస్టర్ శ్రీధర్ బాబు రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. తెలంగాణలో సెమీకండక్టర్ పరిశ్రమల స్థాపన అవకాశాలపై మేధోమధన చర్చ నిర్వహించారు. సెమీకండక్టర్ రంగంలో సింగపూర్ సాధించిన అభివృద్ధి, ఉత్తమ పద్ధతులు, నేర్చుకున్న పాఠాలను ఎస్ఎస్ఐఏ ప్రతినిధులు వివరించారు. ప్రపంచ పెట్టుబడిదారులకు తెలంగాణలో ఉన్న అవకాశాలను పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా మంత్రి శ్రీధర్ బాబు వివరించారు. తెలంగాణలో భారీగా పెట్టుబడులు పెట్టాలని సింగపూర్ పరిశ్రమలకు ఆహ్వానం పలికారు. తెలంగాణ ఆహ్వానానికి ఎస్ఎస్ఐఏ సానుకూలంగా స్పందించింది. ఈ ఏడాది చివర్లో హైదరాబాద్ను సందర్శించి, అవకాశాలను ఎస్ఎస్ఐఏ బృందం పరిశీలించనుంది. సింగపూర్కు చెందిన దిగ్గజ సెమీ కండక్టర్ ఇండస్ట్రీల ప్రతినిధులు, ఎస్ఎస్ఐఏ చైర్మన్ అప్లైడ్ మెటీరియల్స్, ఇంక్. రీజినల్ ప్రెసిడెంట్ బ్రియాన్ టాన్, ఎస్ఎస్ఐఏ వైస్ చైర్మన్, గ్లోబల్ ఫౌండ్రీస్ సింగపూర్ సీనియర్ వీపీ టాన్ యూ కాంగ్, ఎస్ఎస్ఐఏ కార్యదర్శి ఇన్ఫినియన్ టెక్నాలజీస్ ఆసియా పసిఫిక్ ప్రైవేట్ లిమిటెడ్ ప్రెసిడెంట్ ఎండీ సీ.ఎస్ చువా హాజరయ్యారు.

### తొలిరోజు ఇలా...

కాగా.. సింగపూర్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తొలిరోజు పర్యటన కూడా విజయవంతంగా సాగింది. సింగపూర్ విదేశాంగ మంత్రితో సీఎం భేటీ అయ్యారు. అదేవిధంగా ఐటీఈ సంస్థతో ఒప్పందం కుదుర్చుకున్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన స్కిల్ డెవలప్మెంట్ ఇన్స్టిట్యూషన్కు సహకారం కోసం ఐటీఈతో ఒప్పందాన్ని కుదుర్చుకుంది తెలంగాణ ప్రభుత్వం.

## రాష్ట్రంలో కొత్త డిపోలు



-మొదటిపేజీ తరువాయి

సదుపాయాల కల్పనపై దృష్టి పెట్టామని పేర్కొన్నారు.బోర్డు అనుమతి లభించిన నూతన డిపోలు, బస్ స్టేషన్లను త్వరితగతిన పూర్తి చేయాలని ఈ సందర్భంగా ఆర్టీసీ అధికారులను మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశించారు.రాష్ట్రంలో పలు కొత్త బస్ డిపోలు, బస్ స్టేషన్ల నిర్మాణం, బస్ స్టేషన్ల విస్తరణకు ఆర్టీసీ బోర్డు అనుమతి. పెద్దపల్లి జిల్లా, పెద్దపల్లిలో కొత్త బస్ డిపో కోసం నిర్మాణం కోసం రూ.11.70 కోట్లు కేటాయిస్తూ అనుమతులు . ములుగు జిల్లా ఏటూరునాగారంలో కొత్త బస్ డిపో నిర్మాణం కోసం రూ.6.28 కోట్లు కేటాయిస్తూ అనుమతులు . ములుగు జిల్లా ములుగు లో కొత్త బస్ స్టేషన్ నిర్మాణం కోసం రూ. 5.11 కోట్లు కేటాయిస్తూ అనుమతులు . సూర్యాపేట జిల్లా హుజూర్నగర్లో కొత్త బస్ స్టేషన్ కోసం రూ. 3.75 కోట్లు కేటాయిస్తూ అనుమతులు .ఖమ్మం జిల్లా మధిరలో ఆధునిక బస్ స్టేషన్ నిర్మాణం కోసం రూ.10.00 కోట్లు కేటాయిస్తూ అనుమతులు ములుగు జిల్లా మంగపేటలో కొత్త బస్ స్టేషన్ నిర్మాణానికి రూ. 51.00 లక్షలు కేటాయిస్తూ అనుమతులు, పెద్దపల్లి జిల్లా మంథని బస్ స్టేషన్ విస్తరణ కోసం రూ.95.00 లక్షలు కేటాయిస్తూ అనుమతులు . సూర్యాపేట జిల్లా కోదాడ్ వద్ద ఆధునిక బస్ స్టేషన్ నిర్మాణం కోసం రూ. 17.95 కోట్లు కేటాయిస్తూ అనుమతులు 9. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాళేశ్వరంలో ఆధునిక బస్ స్టేషన్ నిర్మాణం కోసం రాబోయే "సరస్వతి పుష్కరాల" దృష్ట్యా ఆధునిక బస్ స్టేషన్ నిర్మాణానికి రూ. 3.95 కోట్లు కేటాయిస్తూ ఆర్టీసీ బోర్డు అనుమతులు ఇచ్చింది.

## త్వరలోనే రాష్టానికి కొత్త అధ్యక్షుడు

-మొదటిపేజీ తరువాయి



మండల కమిటీల్లో సగానికి పైగా బీసీలకే అధ్యక్ష బాధ్యతలను అప్పగించామని చెప్పారు. పార్టీలో మహిళలకు 33 శాతం పదవులు ఇస్తామని తెలిపారు. రేవంత్ రెడ్డి ప్రచారం చేసినంత మాత్రాన ఢిల్లీలో కాంగ్రెస్ పార్టీకి ఓట్లు పడతాయా? అని ప్రశ్నించారు. ఉచితాలు వద్దని బీజేపీ ఎప్పుడూ చెప్పలేదని... రాష్ట్ర ఆదాయ వనరులు చూసుకొని పథకాలను అమలు చేయాలని చెప్పారు. రాష్ట్ర పునర్విభజన చట్టం ప్రకారమే ఏపీకి నిధులను కేటాయించామని చెప్పారు.

### స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓటు అడిగే హక్కు బీజేపీకి మాత్రమే ఉందని వ్యాఖ్య

చెరువుల ఆక్రమణను అరికట్టే చట్టం గతంలోనూ ఉందని, పాత చట్టానికే కాంగ్రెస్ ప్రభుత్వం హైడ్రా అని పేరు పెట్టిందని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అన్నారు. ఈరోజు ఆయన హైదరాబాద్లో మీడియాతో పిచ్చాపాటిగా మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామాల్లో ఉద్యోగులకు వేతనాలు ఇవ్వలేని స్థితిలో ఉందని విమర్శించారు. ఏడు నెలలుగా జీహెచ్ఎంసీ పరిధిలో వీధిలైట్ల నిర్వహణకు నిధులు రావడం లేదన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణను అప్పుల రాష్ట్రంగా చేస్తే కాంగ్రెస్ ప్రభుత్వం దానిని కొనసాగిస్తోందన్నారు. మెట్రో రైల్ రెండో దశకు కేంద్ర ప్రభుత్వం నుంచి సాయం అందుతోందన్నారు. ఇది తమ బాధ్యత అని పేర్కొన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓట్లు అడిగే హక్కు బీజేపీకి మాత్రమే ఉందన్నారు.

## ఫార్ములా ఈ కేసు..

## ఏసీబీ ముందుకు ఆ కంపెనీ ప్రతినిధులు

హైదరాబాద్, జనవరి 18: ఫార్ములా ఈ కార్ రేసింగ్ కేసులో ఏసీబీ విచారణకు ఎస్ నెక్స్ట్ జెన్ కంపెనీ ప్రతినిధులు హాజరయ్యారు. ఈ కేసులో ఇప్పటికే మాజీ మంత్రి కేటీఆర్, సీనియర్ ఐఏఎస్ అధికారి అరవింద్ కుమార్, హెచ్ఎండీఏ రిటైర్డ్ చీఫ్ ఇంజినీర్ బీఎల్ఎన్ రెడ్డిను ఏసీబీ విచారించిన విషయం తెలిసిందే. 2022 అక్టోబర్ 25న జరిగిన తొలి ఒప్పందంపై కంపెనీ ప్రతినిధులను ఏసీబీ ప్రశ్నిస్తోంది. సీజన్ 9, తర్వాత రేస్ల నిర్వహణ బాధ్యత నుంచి తప్పుకోవడంపై ఆరా తీస్తున్నారు. సీజన్ 9 మిగతా రెండు విడతల డబ్బులు ఎందుకు చెల్లించలేదో అని అడిగి తెలుసుకుంటున్నారు. సీజన్ 9 కోసం కేవలం ఒక దఫా రూ.30 కోట్లు మాత్రమే గ్రీన్కో చెల్లించింది. మిగతా రెండు విడతల డబ్బులు ఎఫ్ఈవోకు గ్రీన్కో ఎగ్గొట్టింది. సీజన్ 10 తో పాటు నాలుగు సీజన్లకు ఒప్పందం చేసుకున్నప్పటికీ ఎందుకు వెనక్కి వెళ్లిందో అని నెక్స్ట్ జెన్ కంపెనీ ప్రతినిధులను ఏసీబీ ప్రశ్నించనుంది. అగ్రిమెంట్ ఉల్లంఘనకు ప్రధాన కారణం ఏంటో అని గ్రీన్కోను క్వశ్చన్ చేయనుంది. బీఆర్ఎస్ పార్టీకి ఇచ్చిన ఎలక్టోరల్ బాండ్స్ తేదీలపైనా ఏసీబీ దృష్టిసారించింది.

## పరికి చెరువును కాపాడండి-హైడ్రా కమీషనర్

# రంగనాథ్ కు స్థానిక నాయకులతో కలిసి సిపిఐ వినతి





**షణ్ముఖ వెలుగు కుత్బుల్లాపూర్ ప్రతినిధి జనవరి 18:** జగద్గిరిగుట్ట వెంకటేశ్వర ఆలయం దగ్గర జరుగుతున్న కబ్జాల పై పరిశీలనకు వచ్చిన హైడ్రా కమీషనర్ రంగనాథ్ ను జగద్గిరిగుట్ట స్థానిక అన్ని పార్టీల నాయకులతో కలిసి పరికి చెరువును కూడా పరిశీలించాలని కోరగా వారు పరికి చెరువును పరిశీలించారు . ఈ సందర్భంగా వారు హైడ్రా అదే విధంగా రెవిన్యూ అధికారులతో కలిసి స్థలాన్ని సర్వే చేయిస్తామని,చెరువును కబ్జా చేస్తున్న వాళ్ళను వదిలిపెట్టే ప్రసక్తే లేదని కచ్చితంగా జైలుకు పంపిస్తామని,హద్దులు ఏర్పాటు చేస్తామని అన్నారు. అదే విధంగా వచ్చే బుధవారం నాడు పరికి చెరువు అంశం పైన సమావేశం కూడా నిర్వహిస్తామని,దానికి అందరూ సహకరించాలని ,పరికి చెరువు పరిరక్షణ కొరకు ఒక గ్రూప్ తయారు చేసి ఎప్పటికప్పుడు చెరువు పూడ్చివేత పై సమాచారం ఇవ్వాలని వారు కోరారు.పరికి చెరువును బాలకృష్ణ అనే వ్యక్తి కబ్జా చేస్తున్నాడని స్థానికులు తెలపగా బాలకృష్ణ కబ్జా చేస్తే ఖచ్చితంగా అరెస్టు చేస్తామని హెచ్చరించారు. అదే విదంగా జగద్గిరిగుట్ట దేవాలయం స్థలంలో అక్రమంగా నిర్మాణాలు జరగకుండా చర్యలు తీసుకుంటామని,కుల సంఘాల పేరుతో కొందరు డబ్బులు వసూలు చెయ్యడం, స్థలాలను అమ్ముకోవడం లాంటివి జరుగుతున్నాయని తమ దృష్టికి వచ్చిందని వాటిపైన కూడా సమగ్ర సమాచారాన్ని సేకరించి చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని బాధ్యులను అరెస్టు చేసి జైలుకు పంపిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ఉమా మహేష్,సిపిఐ నాయకులు యాదగిరి,వంశీ,కాంగ్రెస్ నాయకులు నరేందర్ రెడ్డి సాయి పంతులు, ఆంజనేయులు చారి, మహేష్ అరుణ్,బీజేపీ నాయకులు శేఖర్ యాదవ్,రాజు యాదవ్, సురేష్ రెడ్డి, స్థానిక బస్తి నాయకులు పలువురు పాల్గొన్నారు.

## కీ.శే. నందమూరి తారక రామారావు వర్ధంతి సందర్భంగా ఘన

# నివాళులర్పించిన నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి






**షణ్ముఖ వెలుగు కుత్బుల్లాపూర్ ప్రతినిధి జనవరి 18:** ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి కీ.శే. నందమూరి తారక రామారావు 29 వ వర్ధంతి సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ బహదురుపల్లి చౌరస్తాలో కమ్మ సేవా సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత మెడికల్ క్యాంప్ మరియు అన్నదాన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి. ఈ కార్యక్రమంలో కమ్మ సేవ సంఘం సభ్యులు బొడ్డు రవిశంకర్, మాజీ కౌన్సిలర్ రంగారావు, ఎస్. వీరబాబు, సురేష్ వేణు అమోఘ నరేంద్ర, సురేంద్ర, శివరామ్ ప్రసాద్, సురేష్ బాబు సాయి తులసి, ఝాన్సీ సీనియర్ కాంగ్రెస్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి, సిద్దనోళ్ల సంజీవ రెడ్డి, ఎస్ ఎం సి అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి 130 డివిజన్ అధ్యక్షులు సోమన్న శ్రీధర్ రెడ్డి హరి కిరణ్ పటేల్ శ్యామ్ నర్సింహా రెడ్డి నాగేశ్వర్ రెడ్డి, కోలన్ జీవన్ రెడ్డి రాజు చారి, కరణ్ తదితరులు పాల్గొన్నారు.

## రైతు భరోసా, రేషన్ కార్డుల వెరిఫికేషన్ సర్వేను పరిశీలించిన రెవిన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి





**షణ్ముఖ వెలుగు అడ్డ గూడూరు మండల ప్రతినిధి జనవరి 18:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతు భరోసా కొత్త రేషన్ కార్డులు ,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇల్లు ప్రతి నిరుపేదకు అందేలా పరిశీలించి ఎంపిక చేయాలని రెవిన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి అధికారులకు సూచించారు. మండలంలోని అడ్డ గూడూరు, జానకి పురం లో చేపట్టిన రైతు భరోసా, రేషన్ కార్డు ల పథకాలపై చేస్తున్న సర్వే ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నిర్దేశించిన గడువులోగా సర్వే పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. అనంతరం అధికారులతో సమావేశమై రైతు భరోసా, రేషన్ కార్డుల సర్వే తీరును పర్యవేక్షించి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో అడ్డ గూడూరు తహశీల్దార్, అడ్డ గూడూరు ప్రత్యేక అధికారి కృష్ణ, ఎంపీడీవో శంకరయ్య, ఏవో పాండురంగ చారి, ఎంపీఓ ప్రేమలత, ఆర్ ఐ ఉపేందర్, తదితరులు పాల్గొన్నారు.

## సాహు మహారాజ్ యూత్ ఆధ్వర్యంలో కబడ్డీ విజేతలకు బహుమతులు ప్రధానం





**షణ్ముఖ వెలుగు అడ్డ గూడూరు మండలం ప్రతినిధి శుక్రవారం 18:** యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డ గూడూరు మండల పరిధిలోని మానాయకుంట గ్రామంలో సంక్రాంతి పండుగ సందర్భంగా సాహు మాహరాజు యూత్ ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి గ్రామీణ ద్వితీయ కబడ్డీ క్రీడోత్సవాలు నిర్వహించారు. ఈ క్రీడోత్సవాల్లో పలు జట్లు తలపడగా గెలిచిన జట్లకు శుక్రవారం ప్రైజ్ మనీ అందజేశారు. కబడ్డీ పోటీలలో మొదటి బహుమతిగా నూతనకల్ జట్టుకు12,000/- , రెండవ బహుమతిగా రాజపేట జట్టుకు 10000 /-, మూడవ బహుమతిగా రేపాక (డి ) జట్టుకు 8000/-,నాలుగవ బహుమతిగా మానాయికుంట జట్టుకు 6000/-, ఐదవ బహుమతిగా మానాయకుంట (కమిటీ) జట్టుకు 5000/- రూపాయల ప్రైజ్ మనీ సాహు మహారాజ్ యూత్ ఆధ్వర్యంలో విజేతలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కబడ్డీ నిర్వాహకులు క్రీడాకారులు అభిమానులు గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు

## ఎంపీ ఈటెల రాజేందర్ ను కలిసిన ఉప్పల్ ఎమ్మెల్యే



**షణ్ముఖ వెలుగు కాప్రా సర్కిల్ ప్రతినిధి జనవరి 18:** మల్లాపూర్ డివిజన్ పరిధిలోని నెహ్రూ నగర్ కాలనీ సర్వే నెంబర్ 43,44,45 లోని ఎన్ ఎఫ్ సి కంపనీ ప్రహరీ గోడకు ఆనుకొని ఉన్న టి ఎస్ ఐఐసి కి చెందిన ఖాళీ స్థలంలో స్థానికులకు ఉపయోగపడే విధంగా కమ్యూనిటీ హాల్ పార్క్ అభివృద్ధి చేయాలని ఎంపీ ఈటల రాజేందర్ ను మర్యాద పూర్వకంగా కలసి కోరారు. ఈ సందర్భగా మల్కాజ్ గిరి ఎంపీ ఈటల రాజేందర్ మాట్లాడుతూ సంబంధిత అధికారులకు ఫోన్ చేసి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అనంతరం అధికారులు సోమవారం అక్కడికి వస్తామని తెలియజేశారు .ఈ కార్యక్రమంలో మల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ దేవేందర్ రెడ్డి నాయకులు భాస్కర్, లక్ష్మి నారాయణ, బాబు, దుర్గయ్య వాసు , అంజి తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ టి అర్ సేవలు మరువ లేనివి - ఉదయ్ కిరణ్



**షణ్ముఖ వెలుగు,శేరిలింగంపల్లి ప్రతినిధి జనవరి 18:** తెలుగు ప్రజలకు ఎన్ టి అర్ చేసిన సేవలు మరువ లేనివని యలమంచి చారిటబుల్ ట్రస్టు చైర్మన్ యలమంచి ఉదయ్ కిరణ్ అన్నారు. ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా మియాపూర్ డివిజన్ లోని జేపీ నగర్ మయూరి నగర్ లలో ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మియాపూర్ డివిజన్ ప్రధాన కార్యదర్శి యలమంచి ఉదయ్ కిరణ్, టీడీపీ 108 డివిజన్ అధ్యక్షుడు రావిపాటి వెంకటేశ్వర్లు, వినోద్, నాని, ప్రసాద్, మహేశ్వర్ రెడ్డి, బాల మురళి, నవీన్, నాని, రాధాకృష్ణ, ఎంఆర్‌కే చౌదరి, అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

# బీసీలకు కాంగ్రెస్ పార్టీ పెద్ద పీట వేస్తుంది

**ప్రభుత్వ విప్,డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్ రామచంద్రునాయక్**

**మరిపెడ మండల కేంద్రంలో బీసీ సంక్షేమ సంఘం 2025 క్యాలెండరు ఆవిష్కరణ**



**షణ్ముఖ వెలుగు డోర్నకల్ ప్రతినిధి జనవరి 18:** కాంగ్రెస్ పార్టీ బీసీ లకు ప్రాధాన్యత ఇచ్చి పార్టీ పదవుల్లో పెద్ద పీట వేస్తుందని ప్రభుత్వ విప్ డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్ రాంచందర్ నాయక్ అన్నారు. మరిపెడ మున్సిపల్ కేంద్రంలోని స్థానిక ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు గుండాగాని వేణు ఆధ్వర్యంలో రూపొందించిన బీసీ సంక్షేమ సంఘం 2025 సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరణ చేసిన ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రునాయక్ ..మాట్లాడుతూ బీసీ లు రాజకీయంగా ఎదగాలని ఆకాంక్షించారు, కాంగ్రెస్ పార్టీ బీసీ లకు ప్రాధాన్యత ఇస్తుందని అన్నారు, పీసీసీ అధ్యక్షులుగా బీసీ కులానికి చెందిన బొమ్మ మహేష్ కుమార్ ను నియమించిన విషయాన్ని ప్రస్తావించారు, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు ఒంటి కొమ్ము యుగంధర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పెండ్లి రఘువీరా రెడ్డి,డోర్నకల్ నియోజకవర్గం బీసి అధ్యక్షులు ముత్యం రాకేష్, మరిపెడ మండల బీసీ అధ్యక్షులు ఉప్పల రమేష్, కార్యదర్శి కొత్త కొండ భరత్, నర్సింహులు పేట మండలం బీసి అధ్యక్షులు పవన్ బిసి నాయకులు అర్జున్ సాయి ఉమేష్ తదితరులు పాల్గొన్నారు

# రైతు కుటుంబానికి చేయూతగా రైతు బీమా...



**బాధిత కుటుంబానికి రైతు బీమా చెక్కు అందించిన ఎమ్మెల్యే మేఘా రెడ్డి**


**షణ్ముఖ వెలుగు పెబ్బేరు ప్రతినిధి జనవరి 18:** రైతు భీమా రైతులకు కొండంత ధీమా అందిస్తోందని ఎమ్మెల్యే అన్నారు. పెబ్బేరు మండలం బునియాదిపురం గ్రామానికి చెందిన సువార్త మృతి చెందగా రైతు బీమా పథకం కింద 5 లక్షల రూపాయలు మంజూరయ్యాయి. వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి 5 లక్షల బీమా చెక్కును సువార్త కుమారుడు శ్యాంసుందర్ కు శనివారం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... దేశానికి అన్నం అందించే రైతు అకాల మరణం చెందితే రైతు కుటుంబానికి చేయూత గా ఉండటానికి దేశంలో ఎక్కడా అమలు లేని రైతు భీమా చెక్కును అందజేయడం జరిగిందని ఎమ్మెల్యే తెలిపారు. రైతు భీమా స్కీం ఇండియాలోనే లేదు, రైతు అకాల మరణం చెందితే అది ఆక్సిడెంట్ ఐనా, అనారోగ్యం ఐనా, ఆత్మహత్య ఐనా వాళ్ల కుటుంబానికి 5 లక్షల చెక్కు ఎటువంటి మధ్యవర్తుల ప్రమేయం లేకుండా రైతు కుటుంబ సభ్యులకు ఇస్తున్నామని, వాళ్ల కుటుంబానికి ఆసరాగా నిలుస్తున్న నాయకుడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని తెలిపారు. కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ ప్రమోదిని రెడ్డి,మార్కెట్ వైస్ చైర్మన్ ఎద్దుల విజయ వర్ధన్ రెడ్డి, కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటేష్,మాజీ సర్పంచ్ సురేందర్ గౌడ్, యుగంధర్ రెడ్డి,బీరం రాజశేఖర్ రెడ్డి,యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మంగరాయి రాజేష్, శ్యాంసుందర్,మహేశ్ తదితరులు పాల్గొన్నారు.

## ఐఐసీటీ డైరెక్టర్ ను కలిసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**షణ్ముఖ వెలుగు కాప్రా సర్కిల్ ప్రతినిధి జనవరి 18:** ఉప్పల్ నియోజకవర్గ నాచారం లో ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఐఐసిటి డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి తో వారి కార్యాలయంలో పలు విషయాలు చర్చించారు .ప్రధానంగా హబ్సిగూడ నుండి నాచారం వెళ్లే దారి లో ఇరువైపులా ఐఐసిటి ఇన్ స్టిట్యూట్ ఐఐసిటి క్వార్టర్స్ ప్రహరీ గోడల వల్ల ప్రధాన రోడ్డు ఇక్కడికి రాగానే బాటిల్ ల్ నెక్ గా మారి ప్రతి రోజు ట్రాఫిక్ సమస్యలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని డైరెక్టర్ దృష్టికి తీసుకుని రావడం జరిగింది. ఇదే విషయమై సంబంధిత అధికారుల నుండి క్లియరెన్స్ ఇప్పించి రోడ్డు వెడల్పు చేసేలా చూడాలని డైరెక్టర్ ను ఎమ్మెల్యే కోరారు దీనిపై ఐఐసిటి డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి సానుకూలంగా స్పందించి ఎమ్మెల్యే నుండి ఒక లెటర్ ఇవ్వమని కోరగా ఎమ్మెల్యే లెటర్ అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ ఎస్ పార్టీ గ్రేటర్ నాయకులు సాయి జెన్ శేఖర్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి దామోదర రాజనర్సింహ ను కలిసిన ఎమ్మార్పీఎస్ మహిళా రాష్ట్ర అధ్యక్షురాలు జ్యోతి



**షణ్ముఖ వెలుగు కాప్రా సర్కిల్ ప్రతినిధి జనవరి 18:** వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ను వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించిన ఎమ్మార్పీఎస్ రాష్ట్ర మహిళా విభాగం అధ్యక్షురాలు బొల్లం జ్యోతి తదితర ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు అనంతరం ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యచరణ వర్గీకరణ తదితర అంశాలు చర్చించడం జరిగింది. మంత్రి తన వంతు సహకారం ఉంటుందని వర్గీకరణలో వీలైనంత తొందరగా రాష్ట్ర ప్రభుత్వం ఆలోచన చేస్తుందని వారు హామీ ఇచ్చారని తెలియజేశారు

## సమగ్ర సర్వేను పరిశీలించిన ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి కార్పొరేటర్ దేవేందర్ రెడ్డి



**షణ్ముఖ వెలుగు కాప్రా సర్కిల్ ప్రతినిధి జనవరి 18:** ఉప్పల్ నియోజకవర్గ మల్లాపూర్ డివిజన్ లో సమగ్ర కుటుంబ సర్వే ఆధారంగా, ప్రభుత్వ ఆదేశాల ప్రకారం రేషన్ కార్డు లబ్ధిదారుల సర్వేను, క్షేత్ర స్థాయిలో జరుగుతున్న రేషన్ కార్డు దరఖాస్తుల కార్యక్రమంలో ఆకస్మికంగా పరిశీలించిన ఉప్పల్ ఎమ్మెల్యే శ్రీ బండారి లక్ష్మారెడ్డి కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి తదితరులు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్క దరఖాస్తు దారునికి రేషన్ కార్డు లభించేలా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి బిల్ కలెక్టర్ ముఖేష్, స్థానిక నాయకులు నెమలి రవి, తండా వాసుగౌడ్, తిగుళ్ల శ్రీనివాస్ గౌడ్, ధర్మరాజు, శ్రీనివాస్ రెడ్డి, ఉస్మాన్, పరమేష్ రెడ్డి, గణేష్, శ్రీశైలం, రాపోలు శ్రీనివాస్, మెండ రఘు శశి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

## 400 ఏండ్ల నాటి రంగా పూర్ శివాలయాన్ని పదిలపరచాలి

**పురావస్తు పరిశోధకులు డా.ఈమని శివ నాగిరెడ్డి**



**షణ్ముఖ వెలుగు పెబ్బేరు ప్రతినిధి జనవరి 18:** పెబ్బేరు మండలానికి నాలుగు కిలోమీటర్ల దూరంలో ఉన్న బ్రిడ్జి రంగా పూర్ లోని ఓటిగుడిని పరిరక్షించాలని పురావస్తు పరిశోధకుడు,ప్లీచ్ ఇండియా ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ ఈమని శివ నాగిరెడ్డి అన్నారు. గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు బి.రామచంద్రారెడ్డి ఇచ్చిన సమాచారం మేరకు శనివారం నాడు ఆలయాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... వనపర్తి సంస్థానానికి చెందిన జనం పల్లి రంగారెడ్డి నాలుగు వందల సంవత్సరాల క్రితం విజయనగర వాస్తు శిల్ప శైలిలో శివాలయాన్ని నిర్మించాడని,ఆలయ గోడల ద్వారా శిల్పాల పై అనేక పౌరాణిక శిల్పాలు ఆకర్షణియంగా తీర్చిదిద్దబడి నాయని,ఆలయ శిఖరం పై కప్పులభాగం వరకు కూలిపోయిందని,చారిత్రక ప్రాధాన్యత గల ఈ ఆలయాన్ని పునరుద్ధరించాలని గ్రామస్థులకు శివ నాగిరెడ్డి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వెన్నెల సాహిత్య అకాడమీ అధ్యక్షులు ముచ్చర్ల దినకర్, కొత్త తెలంగాణ చరిత్ర బృందం సభ్యులు డాక్టర్ బై రోజు శ్యాంసుందర్ పడే సాయి, కరుణాకర్ రెడ్డి,అద్దంకి రవీంద్ర, గ్రామస్థులు మందడి చిరంజీవి,బాపనపల్లి రమేష్, ఆలేటి జానీ,జల్ల విష్ణు, బాలకృష్ణ,శాంతమ్మ, సాయన్న తదితరులు పాల్గొన్నారు

## ప్రతి గడప గడపకు ప్రభుత్వ పథకాలు అందాలి ఎమ్మెల్యే మేఘా రెడ్డి



**షణ్ముఖ వెలుగు శ్రీరంగాపురం ప్రతినిధి జనవరి 18:** శ్రీరంగాపూర్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఎమ్మెల్యే మేఘా రెడ్డి మాట్లాడుతూ ప్రతి గడప గడపకు ప్రభుత్వ పథకాలు అందాలని అందుకు కాంగ్రెస్ కార్యకర్తలు అందరు సహకరించాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం నిరుపేదల అభివృద్ధి కోసం అనేక పథకాలు చేపట్టిందని, నియోజకవర్గ అభివృద్ధి కోసం తాను ఎంతగానో కృషి చేస్తానని రానున్న అన్ని స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించుకొని మరింత అభివృద్ధిని చేసుకుందామని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో పెబ్బేరు మండల మార్కెట్ చైర్మన్ ప్రమోదిని రెడ్డి,వైస్ చైర్మన్ విజయ వర్ధన్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీహరి రాజు,మండల నాయకులు బీరం రాజశేఖర్ రెడ్డి,వైస్ ప్రెసిడెంట్ నరేందర్ రెడ్డి,మాజీ ఎంపిటిసి పార్వతమ్మ,వెంకటయ్య మరియు కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆకుల లక్ష్మణ్ కు శుభాకాంక్షలు తెలిపిన ఓంకార్ నగర్ అసోసియేషన్ సభ్యులు



**షణ్ముఖ వెలుగు శేరిలింగంపల్లి ప్రతినిధి జనవరి 18:** శేరిలింగంపల్లి నియోజకవర్గ మియాపూర్ డివిజన్, ఓంకార్ నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యుల ఆధ్వర్యంలో మియాపూర్ డివిజన్ బిజెపి నూతన అధ్యక్షుడుగా ఆకుల లక్ష్మణ్ ముదిరాజ్ ఎన్నికైన సందర్భంగా ఓంకార్ నగర్ అసోసియేషన్ సభ్యులు పత్తి భాష శివ, జి.సురేష్ కుమార్, కే. సమ్మయ్య ,కే. దశరథ్, ఎం. యశ్వంత్ జి. సంతోష్, కుమార్ ఎస్. మల్లయ్య డి. సురేష్ కే. భాస్కర్ పి. రవి, జి. కిషన్ లు ఆకుల లక్ష్మణ్ ను శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఓంకార్ నగర్ బస్తి అభివృద్ధికి సహకరించాలని, ముందు ముందు మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు.

## శబరిమలై లో మాజీ డిసిసిబి చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డిని కలిసిన ఆలేరు అయ్యప్ప స్వాములు



**షణ్ముఖ వెలుగు ఆలేరు ప్రతినిధి జనవరి 18:** మాజీ డిసిసిబి చైర్మన్ గొంగిడి మహేందర్ ను యాత్రలో భాగంగా యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణానికి చెందిన అయ్యప్ప స్వాములు శబరిమలైలో శనివారం కలిశారు. సత్యం గురుస్వామి అయ్యప్ప సేవా సన్నిధానం స్వాములు పాశికంటి సోమయ్య పడకంటి సందీప్ చెన్న రాజేష్ ఆంజనేయులు తదితరులు కలిసిన వారిలో ఉన్నారు.

## పేద ప్రజల ఆశాజ్యోతి ఎన్టీఆర్- టీ టీడీపీ రాష్ట్ర కార్యదర్శి రామన్ గౌడ్



**షణ్ముఖ వెలుగు పెబ్బేరు ప్రతినిధి జనవరి 18:** తెలుగుదేశంపార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు,మాజీ ముఖ్య మంత్రి పద్మశ్రీ నందమూరి తారకరామారావు 29 వ వర్ధంతిని పురస్కరించుకొని పెబ్బేరు పట్టణం లోని ప్రభుత్వ ఆసుపత్రి లో తెలుగుదేశం పార్టీ నాయకులు రోగులకు పండ్లు బ్రెడ్ పంపిణి చేసారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి రామన్ గౌడ్ మాట్లాడుతు సమాజమే దేవాలయం - ప్రజలే దేవుళ్లు అని భావించి తెలుగుదేశం పార్టీని స్థాపించి బడుగు, బలహీన వర్గాల వారికి అండగా నిలబడిన ఎన్టీఆర్ సినీ రంగంలో ముందు తరాలకు గుర్తుండేలా శ్రీ కృష్ణుడు రాముడు పలు దేవతల పాత్రలతో ప్రజల మనస్సుల్లో దేవుడు గా స్థానం సంపాదించి తెలుగు ప్రజల ఆత్మ గౌరవం కోసం రాజకీయ పార్టీ స్థాపించి దేశ రాజకీయాల్లో సంచలనంగా ఎన్టీర్ దేశ రాజకీయాల్లో తనదైన ముద్ర వేసారు యావత్ దేశంలో ఎక్కడా లేని విధంగా పేద వారికి రెండు రూపాయలకే కిలో బియ్యం పథకంతో ఆహార భద్రత రైతాంగం కోసం భూమి శిస్తు రద్దు 50 రూపాయలకే హార్స్ పవర్ కరెంట్ అందించినట్లు రామన్ గౌడ్ గుర్తు చేసారు .ఆడవాళ్లకు ఆస్తిలో హక్కు మహిళల కోసం పద్మావతి యూనివర్సిటీ స్థాపన గురుకుల విద్యా విధానం ప్రారంభించారని ప్రజలకు అందుబాటులోకి పాలన ఉండేందుకు మండల వ్యవస్థ ఏర్పాటు తెలంగాణలో కరణం వ్యవస్థ రద్దు చేసి ప్రజలకు ఎన్నో ప్రయోజనాలు చేకూర్చారని రామన్ గౌడ్ అన్నారు. ఈ కార్యక్రమంలో పెబ్బేరు ప్రభుత్వ డాక్టర్ హరినాథ్ రెడ్డి రాజ శేఖర్ తెలుగుదేశం పార్టీ నాయకులు వాకిటి బాలరాజు రాఘవేందర్ గౌడ్, తిరుమలేష్, మురళీ గౌడ్, రాజు శెట్టి, పరమేష్, రాముడు చంద్రశేఖర్, ఎల్లారెడ్డి ఎల్లా స్వామి, నెశబాలరాజ్ అరవింద్ పాల్గొన్నారు

## శ్రీ రంగాపురం మండలంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన లు చేసిన ఎమ్మెల్యే మేఘా రెడ్డి



**షణ్ముఖ వెలుగు శ్రీరంగాపురం ప్రతినిధి జనవరి 18:** శ్రీరంగాపురం మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసిన ఎమ్మెల్యే మేఘా రెడ్డి ఎమ్మెల్యే మేఘా రెడ్డి పర్యటనలో భాగంగా ముందుగా తాటి పాముల గ్రామంలో అదనపు తరగతి గదుల శంకుస్థాపన చేసి, కంబాళాపురం,వెంకటాపూర్, శేరుపల్లి గ్రామాల్లో నూతన సిసి రోడ్లకు భూమి పూజ అనంతరం శ్రీరంగాపూర్ మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలకు ప్రహరీ గోడ నిర్మాణ భూమి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేఘా రెడ్డి మాట్లాడుతూ మండల కేంద్రంలోని అన్ని గ్రామాలను అన్ని విధాలుగా అభివృద్ధి పరుచుకుందామని ప్రజలందరూ సమిష్టిగా ఉంటూ మరింత అభివృద్ధిని చేసుకుందామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పెబ్బేరు మార్కెట్ యార్డ్ చైర్మన్ ప్రమోదిని రెడ్డి,మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ ఎద్దుల విజయ వర్ధన్ రెడ్డి,శ్రీరంగాపూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు రాముల యాదవ్, శ్రీరంగాపూర్ మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీహరి రాజు, మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు బీరం రాజశేఖర్ రెడ్డి,మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షులు నరేందర్ రెడ్డి, బీసీ సెల్ అధ్యక్షులు రాజా గౌడ్,ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు కురుమన్న,ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి ఆశన్న ,మండల కాంగ్రెస్ కార్యకర్తలు సయ్యద్ వాయిద్దీన్, వెంకటయ్య, మేకల వెంకటయ్య, నాగరాజు, శివ, వెంకటేష్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## వెయ్యి గొంతులు లక్ష డప్పుల మహా ప్రదర్శనను విజయవంతం చేద్దాం


**జిల్లా కార్యదర్శి శనిగరపు రవిందర్**



**షణ్ముఖ వెలుగు కమాలాపూర్ ప్రతినిధి జనవరి 18:** కమాలాపూర్ మండల కేంద్రంలో మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు కమలాపుర్ టౌన్ లో ఎంఎస్పి జిల్లా కార్యదర్శి శనిగరపు రవిందర్ మాదిగ ఆధ్వర్యంలో డప్పు కళాకారులు సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో డప్పు కళాకారులు, మాదిగ పెద్దలు రాజకీయ పార్టీ నాయకులు పాల్గొని డప్పులతో దరువులు వేస్తూ డప్పు కళాకారులంతా ఏకమై వర్గీకరణ సాధించుకోవడం కోసం ఫిబ్రవరి 7న హైదరాబాదులో జరగబోయే వెయ్యి గొంతులు లక్ష డప్పుల మహా ప్రదర్శనను విజయవంతం చేయడంలో భాగంగా ఈ నెల 20 న హనుమకొండ జిల్లా కేంద్రంలో జరగబోయే వెయ్యి గొంతులు లక్ష డప్పుల జిల్లా సన్నాహక మహా ప్రదర్శనను విజయవంతం చేయాలని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో మాట్ల మొగిలి మాదిగ దండోరా డప్పు కళా బృందం కమాలాపూర్ గ్రామ అధ్యక్షులు, పుల్ల సదానందం మాదిగ ఉపాధ్యక్షులు శనిగరపు రవిందర్ సుక్క మాదిగ కార్యదర్శి , పుల్ల అనిల్ ప్రధాన కార్యదర్శి కోశాధికారి గొర్రె ఆదాము దళిత సంఘం నాయకులు పుల్ల వినోద్ కుమార్ మాట్ల రమేష్ మాదిగ, మాట్ల వెంకటేశం మాదిగ మాజి ఎంపీటీసీ శనిగారపు సమ్మయ్య మాదిగ మాజీ సర్పంచ్ పుల్ల కొమురయ్య మాదిగ , పుల్ల శ్రీనివాస్ మాదిగ పుల్ల రామస్వామి మాదిగ పుల్ల ఐలయ్య మాదిగ, మాట్ల కుమార్ మాదిగ, కమలాపూర్ మాదిగ పెద్దలు తదితరులు పాల్గొన్నారు

## నా బలం బలగం మీరే ఎమ్మెల్సీ స్వతంత్ర అభ్యర్థి యాదగిరి శేఖర్ రావు





**షణ్ముఖ వెలుగు ఎల్లారెడ్డి పేట మండల ప్రతినిధి జనవరి 18** ప్రవేట్ పాఠశాలల ఉపాధ్యాయులు నన్ను గెలిపిస్తే వారి సంరక్షణ కోసం సంరక్షణ చట్టం తీసుకువస్తానని కరీంనగర్, అదిలాబాద్, నిజామాబాద్, మెదక్, నియోజకవర్గాల స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్న యాదగిరి శేఖర్ రావు అన్నారు. శనివారం ఎల్లారెడ్డి పేట మండల కేంద్రంలోని సాయి శివ గార్డెన్స్ లో మండలంలో గల వివిధ ప్రైవేటు పాఠశాలల ఉపాధ్యాయులతో సమావేశం ఏర్పాటు చేసిన స్వతంత్ర అభ్యర్థి యాదగిరి శేఖర్ రావు మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాలల ఉపాధ్యాయులకు సంరక్షణ చట్టం తీసుకు వస్తానని,నా బలం బలగం మీరే అని అయినా అన్నారు. కరోనా సమయంలో దాదాపు రెండు లక్షల 21 వేల మంది ప్రైవేటు ఉపాధ్యాయులకు 25 కేజీల బియ్యం, 2 వేల రూపాయలు గత ప్రభుత్వంతో తను పోరాడి ఇప్పించడం జరిగిందని అన్నారు. నన్ను పట్ట భద్రుల ఎమ్మెల్సీ గా గెలిపిస్తే పది లక్షల హెల్త్ కార్డుతో పాటు, 10 లక్షల ఆరోగ్య భీమా, అందిస్తానని భరోసా ఇచ్చారు. ప్రైవేటు పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు షుగర్, బిపి, బ్రెయిన్ స్ట్రోక్, హార్ట్ ఎటాక్, లాంటి వ్యాధులతో ప్రయివేట్ ఉపాధ్యాయులు బాధపడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు నాన్ టీచింగ్ డ్రైవర్స్ , ఆయా లకు, సైతం హెల్త్ ఇన్సూరెన్స్ వర్తింపజేసే విధంగా పోరాడతానని పేర్కొన్నారు, రాష్ట్రంలో 1995-2000 సంవత్సరాలలో ప్రైవేట్ పాఠశాలల కారణంగా 78% అక్షరాస్యత పెరిగిందని అన్నారు. 61 సంవత్సరాలు నిండిన వారికి దాదాపుగా పదివేల రూపాయల పింఛన్ వచ్చే విధంగా, పోరాటం చేస్తానని, ప్రైవేట్ టీచర్లను కాపాడుకునే బాధ్యత ప్రభుత్వాల మీద ఉందని, అన్నారు. 2016 వ సంవత్సరం పూర్వం రాష్ట్రంలోని 8 వేల ప్రైవేటు పాఠశాలలకు నర్సరీ, ఎల్కేజీ, యూ కేజీ, లకు ప్రభుత్వం నుండి తను పర్మిషన్ ఇప్పించానని అన్నారు. నాకు ఎలాంటి బిజినెస్ లు లేవు, సంక్షేమమే నా ధ్యేయమని, పేర్కొన్నారు. 2021 నుండి విద్యార్థులకు 8 వేల కోట్ల ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు ఉన్నాయని అన్నారు. దీంతో రాష్ట్రంలో కొన్ని ప్రైవేట్ పాఠశాలలు, ఇంజనీరింగ్ కళాశాలలు మూత పడ్డాయని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేయాలని కుట్రలు పన్నుతున్నాయని, కేంద్ర ప్రభుత్వం విద్యార్థుల నుండి సుంకం తీసుకొని దానిలో 10 శాతం కూడా విద్యా వ్యవస్థకు కేటాయించడం లేదని, పాలకులు, పాలితులు, మధ్య అగాధం పూడ్చడానికి తాను ప్రయత్నం చేస్తానని అన్నారు. ప్రభుత్వ ఖజానా ఖాళీ కావడంతో మార్చి 31 న 10 వేల మంది ప్రభుత్వ ఉద్యోగులు పదవి విరమణ చేస్తున్నారని, వారికి ఉద్యోగ విరమణ బెనిఫిట్స్ ఇవ్వాల్సి వస్తుందని వారి కాల పరిమితిని 64 సంవత్సరాలకు పెంచాలని రాష్ట్ర సర్కారు భావిస్తుందని అన్నారు. నాలుగు నియోజకవర్గాల పరిధిలో 20 లక్షల మంది పట్టభద్రులు ఉండగా కేవలం నాలుగు లక్షల మంది మాత్రమే ఓటర్లుగా నమోదు చేసుకున్నారని అన్నారు. ఈ సమావేశంలో ట్రస్మా జిల్లా అధ్యక్షులు నాగుల శ్రీనివాస్ గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు ఎండి లతీఫ్, మండల అధ్యక్షులు లక్ష్మీనారాయణ, శ్రీ చైతన్య స్కూల్ ప్రిన్సిపాల్, మాస్టర్ మైండ్ స్కూల్ ప్రిన్సిపాల్, ప్రవేట్ పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# మన కుటుంబ సభ్యులను మనం రక్షించగలం

**రాజన్న సిరిసిల్ల జిల్లా రవాణాశాఖ మోటారు వాహన తనిఖీ అధికారి వంశీదర్**







**షణ్ముఖ వెలుగు ఎల్లారెడ్డి పేట మండల ప్రతినిధి జనవరి 18** జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాన్ని పురస్కరించుకొని రాజన్న సిరిసిల్లా జిల్లా ఎల్లారెడ్డి పేట మండలం దుమాల గ్రామ జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థులకు రోడ్డు భద్రత గురించి ముఖ్య విషయాలు విద్యార్థులకు తెలిపారు. మీరంతా మీ మీ కుటుంబం తో బంధువులతో మిత్రులతో ప్రయాణము చేస్తారు కాబట్టి దయచేసి మీరు ప్రయాణం చేసేటప్పుడు మీ ప్రయాణం సుఖ ప్రదం గా సంతోషంగా జరగాలి కాబట్టి మీ పాఠశాలకు వచ్చి రోడ్డు భద్రతా అవగాహనా గురించి ఈ కార్యక్రమము చేపట్టడం జరుగుతుందన్నారు. అధిక వేగం, ప్రమాదాలకు ముఖ్య కారణము అతివేగం మీ నాన్నలకు అన్నలకు బంధువులకు అతివేగం వద్దు అని తెలియచేయండి, రేపటి రోజు మీరు పెద్దవారైనకా కూడా ఈ విషయం మరువద్దు మత్తు పదార్థాలను తీసుకోని వాహనాలు నడపకూడదు, డ్రైవింగ్ చేసేప్పుడు మన ద్యాస రోడ్డు మీదే ఉండాలి మన గమ్యస్థానం చేరే వరకు దృషి మరలచ్చ కూడదు. మొబైల్ ఫోన్ మాట్లాడుతూ వాహనాన్ని నడుపరాదు. పని ఒత్తిడి లో డ్రైవింగ్ చేయరాదని రోడ్డు భద్రత నియమాలు తప్పనిసరిగా పాటించాలని ఓవర్ టేక్ చేసే సమయములో ఓపిక శ్రద్ధ చాల అవసరము సరిగా ఓవర్ టేక్ చేయకపోవడము రోడ్డు వంపులు వద్ద మీకు రోడ్డు కొంత దూరం వరకు కనిపించదు మనకు రోడ్డు సరిగా కనపడనప్పుడు ఓవర్ టేక్ చేయరాదని రోడ్డు పైన ఒకే లైన్ లో ప్రయానించాలని మీ ఎదుటివారు తప్పు చేసినప్పుడు మీ తప్పును గమనించి వారు చేసిన తప్పుతో ప్రమాదము జరగకుండా ప్రయత్నించాలని కార్లలో ప్రయాణము చేసేప్పుడు తప్పనిసరిగా సీట్ బెల్ట్ ధరించాలని బస్సు లో ప్రయాణం చేసి దిగిన వెంటనే మన నడక ప్రారంభించకూడదని బస్సు వెళ్లిన తరువాత రోడ్డు కి ఇరువైపుల వాహనాలను గమనించి రోడ్డు దాటాలని తెలిపారు. ఈ కార్యక్రమములో పాఠశాల వంద మంది విద్యార్థులు రాజన్న సిరిసిల్లా జిల్లా రవాణాశాఖ మోటారు వాహనముల తనిఖీ అధికారి జి వంశీదర్, సహాయక మోటారు వాహనాల తనిఖీ అధికారి ప్రత్విరాజ్ వర్మ మరియు పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిబ్బంది పాలుగొన్నారు.

# సఖి సెంటర్ సేవలపె మహిళలకు అవగాహన సదస్సు





**షణ్ముఖ వెలుగు ఖానా పురం ప్రతినిధి జనవరి 18:** నర్సంపేట నియోజకవర్గ ఖానా పురం మండలంలో మంగళవారిపేట గ్రామం లో గ్రామైఖ్య సంఘాల మహిళ సభ్యులకు మహిళా శిశు, దివ్యాంగుల వయో వృద్ధుల శాఖ వరంగల్ సఖి సెంటర్ సంయుక్తంగా సఖి సెంటర్ సేవలపై అవగాహన సదస్సు నిర్వహించారు. సఖి కేంద్రం వర్కర్ లు తిరుమల స్వప్న మాట్లాడుతూ మహిళా శిశు దివ్యాంగుల వయోవృద్ధులు శాఖ మరియు సర్వోదయ సంస్థ ఆధ్వర్యంలో సఖీ సెంటర్ పని చేస్తుందని సఖి సెంటర్ ద్వారా మహిళలకు , పిల్లలకు అందించే సేవలు వివరించారు. మహిళల, బాలికల రక్షణ భద్రత కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సఖి సెంటర్లను నడిపిస్తున్నారని తద్వారా బాధిత మహిళలకు కౌన్సిలింగ్ పోలీస్ సహాయం , న్యాయ సహాయం , వైద్య సహాయం , తాత్కాలిక వసతి వంటి సేవలను ఉచితంగా 24 గంటలు అందుబాటులో ఉంటూ అందిస్తామని తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో బయటకు రాలేని మహిళలు మహిళ హెల్ప్ లైన్ 181 కాల్ చేసినట్లయితే ఆపద నుండి రక్షించడం జరుగుతుందన్నారు. ప్రస్తుత సమాజంలో మహిళలు బాలికలు ఎదుర్కొంటున్న హింస వాటికి కారణాలు మహిళల బాలికల హక్కులు చట్టాల గురించి ముఖ్యంగా గృహ హింస చట్టం , బాల్య వివాహాలు నిరోధక చట్టం, పోస్కో చట్టం , సీనియర్ సిటిజన్స్ యాక్ట్ , అత్యవసర సమయాల్లో ఉపయోగించాల్సిన టోల్ ఫ్రీ నెంబర్స్ 100 ,181 ,1098 ,14567 వంటి వాటిపై అవగాహన కల్పించారు. పిల్లలు సెల్ ఫోన్లు వినియోగించకుండా ఇంట్లో తల్లితండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీసీ కరుణ వీఓఏ లు సరోజన మమత గ్రామైక్య మహిళా సంఘాల సభ్యులు ఎఎన్ఎం లు వినోద ఆశా కార్యకర్త లు పాల్గొన్నారు.

## ఆక్రమణకు గురైన ప్రభుత్వ డిగ్రీ కళాశాల స్థలాన్ని పరిశీలించిన మార్కెట్ కమిటీ చైర్మన్



**షణ్ముఖ వెలుగు నర్సంపేట ప్రతినిధి జనవరి 18:** నర్సంపేట పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల స్థలాన్ని కొంత మంది వ్యక్తులు చదును చేసి ఆక్రమించుకునే ప్రయత్నం చేస్తున్నట్లు నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి దృష్టికి రావడంతో ఆయన ఆదేశాలతో ఆక్రమణకు గురవుతున్న డిగ్రీ కళాశాల భూమిని నర్సంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్ పరిశీలించారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్ మాట్లాడుతూ నర్సంపేట పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల భూమిని సంక్రాంతి సెలవుల్లో ఎవరు లేని సమయంలో కొందరు వ్యక్తులు ఆక్రమించడానికి చదును చేసినట్లు కనిపిస్తుందన్నారు. ఇట్టి విషయాన్ని డిగ్రీ కళాశాల అధ్యాపక బృందం ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి దృష్టికి తీసుకువచ్చారని అన్నారు. ఎమ్మెల్యే ఆదేశాలతో స్థలాన్ని పరిశీలించడం జరిగిందని అన్నారు. నర్సంపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల అభివృద్ధి కోసం ఎమ్మెల్యే ఎస్ డీఎఫ్ నిధుల నుండి ప్రహారీ గోడ కోసం 15 లక్షల రూపాయలు కేటాయించినట్లు తెలిపారు. అదే విధంగా నూతన తరగతి గదుల నిర్మాణానికి 20 లక్షల రూపాయలు కేటాయించి గదుల నిర్మాణం పూర్తి చేయడం జరిగిందని , మరొక మూడు గదుల నిర్మాణానికి ప్రతిపాదనలు కూడా పంపించడం జరిగిందని అన్నారు. ప్రభుత్వ విద్యా సంస్థలను కాపాడాలని విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలనే లక్ష్యంతో వాటి అభివృద్ధి కోసం ఎమ్మెల్యే కృషి చేస్తున్నారని అన్నారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల స్థలాన్ని ఆక్రమించిన విషయాన్ని రెవెన్యూ అధికారులకు తెలియజేయడం జరిగిందని అక్రమార్కులు ఎవరైనా ఉపేక్షించేది లేదని ప్రభుత్వ భూములు కబ్జా చేయాలనుకునే వారిపై చట్ట ప్రకారం శిక్ష పడేలా చూస్తామని అయన అన్నారు. ఈ కార్యక్రమంలో డిగ్రీ కళాశాల అధ్యాపక బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

## రత్నాపూర్ వాసి బాస మధు కు అర్థశాస్త్రం లో ఉస్మానియా యూనివర్సిటీ డాక్టరేట్



**షణ్ముఖ వెలుగు మల్లాపూర్ ప్రతినిధి జనవరి 18:** మల్లాపూర్ మండలంలోని రత్నాపూర్ గ్రామానికీ చెందిన బాస మధుకు ఉస్మానియా యూనివర్సిటీ నుంచి అర్థ శాస్త్రం విభాగంలో భాగంగా తెలంగాణలో ప్రధానమంత్రి జన్ ధన్ యోజన ద్వారా ఆర్థిక సమ్మిళితం అధ్యయనం అన్న అంశంపై పరిశోధన చేసినందుకు డాక్టరేట్ (డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ) అవార్డు లభించింది. 2017 సంవత్సరంలో నిర్వహించిన పీహెచ్ డీ ప్రవేశ పరీక్షలో మొదటి ర్యాంక్ సాధించి, ఆ తరువాత వివిధ ప్రభుత్వ ఉద్యోగాలు సాధించిన నేపథ్యంలో గురువుల ప్రోత్సాహంతో పీహెచ్.డి పూర్తి చేశానని, అందుకు ప్రతిఫలంగా ఈ అవార్డు లభించిందని డాక్టర్ మధు శనివారం తెలిపారు. ప్రస్తుతం మెట్ పల్లి తహసీల్దార్ కార్యాలయంలో మండల సహాయ గణాంక అధికారి( ఏఎస్ఓ) గా విధులు నిర్వర్తిస్తున్నానని, ఇంటర్మీడియట్ తరువాత చదువు కొనసాగలేని పరిస్థితిని ఎదుర్కొని, అవార్డును సాధించడం వల్ల డ్రాపౌట్ టు డాక్టరేట్ - విత్ గవర్నమెంట్ ఎంప్లాయిమెంట్ సాధించడం ఎంతో గర్వకారణంగా ఉందని ఆయన స్పష్టం చేశారు. ఇటీవల ప్రభుత్వం నిర్వహించిన జూనియర్ లెక్చరర్ల భర్తీ ప్రక్రియలో భాగంగా అర్థశాస్త్రం సబ్జెక్ట్ లో జూనియర్ లెక్చరర్ గా ఎంపికయ్యానని ఆయన ఆనందం వ్యక్తం చేశారు. తల్లిదండ్రులు ,భార్య, గురువులు, స్నేహితులు తదితరులు ఇచ్చిన ప్రోత్సాహం వల్లనే జీవితంలో విజయాలను సాధిస్తున్నానని తెలిపారు.

## దక్షిణ భారత వైజ్ఞానిక ప్రదర్శనకు ఎంపికైన విద్యార్థిని సన్మానించిన కాంగ్రెస్ పార్టీ పట్టణ కార్యదర్శి తుమ్మనపల్లి రాంప్రసాద్



**షణ్ముఖ వెలుగు మెట్ పల్లి ప్రతినిధి జనవరి 18:** ఈ నెల 7 వ తేదీ మహబూబ్ నగర్ జిల్లా జడ్చర్ల లో జరిగిన రాష్ట్ర స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనలో పాల్గొన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మెట్ పల్లి విద్యార్థిని గట్టాడి వర్షిత తండ్రి గట్టాడి దత్తాత్రి ను అభినందించిన మెట్ పల్లి కాంగ్రెస్ నాయకులు. వర్షిత ఈనెల 21 తేదీన పుదుచ్చేరిలో జరిగే దక్షిణ భారత వైజ్ఞానిక ప్రదర్శనకు ఎంపిక కావడం మరియు తాను ప్రదర్శించబోయే ప్రాజెక్ట్ అంశం : సహజ వ్యవసాయ పద్ధతులలో భాగంగా మల్టీ పర్పస్ క్రాఫ్ట్ ప్రొటెక్టర్ ప్రాజెక్టు విజయం సాధించాలని కోరుకోవడం జరిగింది. ఈ సందర్బంగా నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో ఎల్ల వేళలా విద్యార్థుల పట్ల వారి భవిష్యత్తు పట్ల వారికి కావాల్సిన అవసరాలని ఏర్పాటు చేయడం,ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి కి కృషి చేస్తుందని తెలియజేయడం జరిగింది . ఇట్టి కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ కార్యదర్శి & 25 వ వార్డు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తుమ్మనపల్లి రాంప్రసాద్ , యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు జెట్టి లక్ష్మణ్, ఎన్ ఎస్ యూ ఐ జిల్లా పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ బిర్కుల విజయ్ పటేల్, నాయకులు జాజుల రాజగోపాల్ ,కొమిరెడ్డి శేషు శ్రీధర్ మరియు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కె.కనకతార, ఉపాధ్యాయులు రత్నాకర్ ,మారుతి, ప్రసాద్ మరియు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు

## ఆలేరులో ఘనంగా మాజీ సీఎం ఎన్టీఆర్ వర్ధంతి



**షణ్ముఖ వెలుగు ఆలేరు ప్రతినిధి జనవరి 18:** తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు విశ్వ విఖ్యాత నట సార్వభౌమ నటరత్న మాజీ ముఖ్యమంత్రి పద్మశ్రీ డా. నందమూరి తారక రామారావు 29 వ వర్ధంతిని పురస్కరించుకొని శనివారం యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణంలోని రైల్వే గేట్ చౌరస్తా వద్ద గల తెలుగుదేశం పార్టీ గద్దె వద్ద ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించిన అనంతరం పండ్ల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు మల్ రెడ్డి సాంభిరెడ్డి పట్టణ పార్టీ అధ్యక్షుడు రాచర్ల నర్సింహులు టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి భోగ సంతోష్ జిల్లా నాయకులు వాసాల భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

## పంతాటి అరవింద్ జన్మదినం సందర్భంగా శివాలయంలో అన్నదాన కార్యక్రమం



**షణ్ముఖ వెలుగు జమ్మికుంట ప్రతినిధి జనవరి 18 :** కరీంనగర్ జిల్లా జమ్మికుంట విశ్వేశ్వర ఆలయం శివాలయం బొమ్మల గుడిలో ఆకుల చిన్న సాయి జన్మదినం పంతాటి అరవింద్ జన్మదినం సందర్భంగా శివాలయంలో నిరుపేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు యాంసాని సురేష్ పొనగంటి మధు పొనగంటి రాకేష్ (బ్రిక్స్ ) పుప్పాల అరవింద్ పొనగంటి సాయి ఆకుల పెద్ద సాయి తోట అఖిల్ న్యాకంటి అవినాష్ కందుకూరి శ్రీనివాస్ ఆకుల వంశీ తదితరులు పాల్గొన్నారు.ల

## క్రికెట్ టోర్నమెంట్ ఫైనల్ మ్యాచ్ విన్నర్ ఆకాష్ టీం






**షణ్ముఖ వెలుగు మల్లాపూర్ ప్రతినిధి జనవరి 18:** మండలంలోని మొగిలిపేట గ్రామంలో గ్రామానికి చెందిన సల్మాన్ ఖాన్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో మొగిలిపేట విలేజ్ లెవెల్ క్రికెట్ టోర్నమెంట్ గత వారం రోజుల క్రితం ప్రారంభించగా ఇందులో మొత్తం 6 టీంలు పాల్గొన్నాయి. ఫైనల్ మ్యాచ్ కి చేరుకున్న ఆకాష్ టీం మరియు పటేల్ టీం శనివారం రోజున పోటీ పడగా ఉత్కంఠ పోరులో ఆకాష్ టీం మొదటి స్థానం సాధించగా రెండో స్థానంలో పటేల్ యూత్ వారు నిలిచారు. మ్యాన్ ఆఫ్ ది సిరీస్ మరియు టోర్నమెంట్ మోస్ట్ సిక్సెస్ దండ వేణి రోహిత్ గెలువగా మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ ఎలాల అరుణ్ లు గెలుచుకున్నారు. గెలిచిన క్రీడాకారులకు విడిసి చైర్మన్ మహబూబ్ ఖాన్ తన స్వంత నిధులతో బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధికార ప్రతినిధి గంధం రాజేశం, ఓబీసీ సెల్ మండల అద్యక్షుడు వరద సురేష్, క్రీడాకారులు , క్రీడాభిమానులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## ఫోటో గ్రాఫర్స్ అసోసియేషన్ అధ్యక్షుడుగా హరిప్రసాద్



**షణ్ముఖ వెలుగు హుజురాబాద్ రూరల్ ప్రతినిధి జనవరి 18:** మండల ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ అధ్యక్షుడిగా తలకొక్కుల హరి ప్రసాద్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. స్థానిక శిశు మందిరం పాఠశాలలో శనివారం అసోసియేషన్ సభ్యులు సమావేశమయ్యారు ఈ సమావేశంలో అధ్యక్షుని గా ఏకగ్రీవంగా ఎన్నుకున్న ఈ పదవి కాలం రెండు సంవత్సరాలు ఉంటుందని సభ్యులు తీర్మానించారు. ఈ సందర్భంగా హరి ప్రసాద్ మాట్లాడుతూ.. సంఘం కోసం సంఘం నియమాల కోసం పని చేస్తానని సంఘం అభివృద్ధి కోసం కృషి చేస్తానని తనపై నమ్మకంతో అధ్యక్షుడు గా ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు రాష్ట్ర అధ్యక్షులు హుస్సేన్, రాష్ట్ర కార్యదర్శి సిరి రవన్న, రాష్ట్ర సలహాదారు కేదార్ రెడ్డి, మాజీ అధ్యక్షులు మాచర్ల రాజుకి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశానికి ఉపాధ్యక్షులు యాకుబ్ అలీ, ప్రధాన కార్యదర్శి దూలం చిరంజీవి, శ్రీశైలం, వోడపల్లి రాజు, మధుకర్, ఎడ్ల కుమార్, భాష బోయిన రాజేష్, బింగి మురళి, రాజేష్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

## మెట్ పల్లి నుండి రాయికల్ వెళ్తున్న బస్సు కు తృటిలో తప్పిన ప్రమాదం



**షణ్ముఖ వెలుగు మెట్ పల్లి క్రైమ్ ప్రతినిధి జనవరి 18:** మెట్ పల్లి నుండి రాయికల్ వెళ్తున్న బస్సు ప్రయాణికులకు త్రుటిలో పెను ప్రమాదం తప్పింది. టీజి 02 యూబి 0228 బస్ డ్రైవర్ సతీష్ డ్రైవింగ్ చేస్తుండగా ఒక్క సారిగా నీరసంతో కళ్ళు తిరగడంతో అప్రమత్తమైన డ్రైవర్ బస్సును పాత బస్టాండ్ వద్ద రోడ్ పక్కకు బస్సును నిలపడం తో ప్రయాణికులు ఊపిరి పీల్చుకున్నారు. నీరసంగా ఉన్న డ్రైవర్ ను ప్రయాణికులు ప్రభుత్వ ఆసుపత్రి కి తరలించారు. చికిత్స పొందుతున్న డ్రైవర్ ను డిపో మేనేజర్ దేవరాజు పరామర్శించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. బస్సులో ఉన్న ప్రయాణికులకు ఎలాంటి ప్రమాదం జరుగలేదని డీఎం తెలిపారు. వేరే డ్రైవర్ ను ఏర్పాటు చేసి ప్రయాణికులను సురక్షితంగా గమ్యం చేర్చినట్లు ఆయన పేర్కొన్నారు.

## రేషన్ కార్డుల సర్వేను పర్యవేక్షించిన అడిషనల్ కలెక్టర్ బి ఎస్ లత



**షణ్ముఖ వెలుగు మెట్ పల్లి క్రైమ్ ప్రతినిధి జనవరి 18:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రేషన్ కార్డుల సర్వేను మెట్ పల్లి మున్సిపల్ పరిధిలో గల ఆరపేట 5 వ వార్డులో అడిషనల్ కలెక్టర్ బి ఎస్ లత పర్యవేక్షించారు . ఈ కార్యక్రమంలో ఆర్డీవో ఎన్ శ్రీనివాస్ మున్సిపల్ కమిషనర్ టి మోహన్ ఎమ్మార్వో ఆర్ శ్రీనివాస్ ,మేనేజర్ వెంకటలక్ష్మి, ఆర్ ఐ అక్షయ్ మెప్మా టిఎంసి సోమిడి శివ , ముజీబ్ వార్డు ఆఫీసర్ అనిల్ సతీష్ తదితరులు పాల్గొన్నారు

## కార్మికులు కార్మిక సంక్షేమ చట్టాలను ఉపయోగించుకోవాలి -సీనియర్ సివిల్ కోర్టు జడ్జి డి. నాగేశ్వరరావు




**షణ్ముఖ వెలుగు మెట్ పల్లి క్రైమ్ ప్రతినిధి జనవరి 18:** మెట్ పల్లి వ్యవసాయ మార్కెట్ ఆవరణలో కార్మికులు కార్మిక సంక్షేమ చట్టాలను ఉపయోగించు కోవాలని సీనియర్ సివిల్ కోర్టు జడ్జి డి నాగేశ్వరరావు శనివారం మెట్ పల్లి మార్కెట్ యార్డులో న్యాయ విజ్ఞాన సదస్సు మండల లీగల్ సేల్ అథారిటీ ఆధ్వర్యంలో న్యాయ వాదుల సంఘం అధ్యక్షులు పుప్పాల లింబాద్రి అధ్యక్షతన నిర్వహించారు . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సీనియర్ సివిల్ కోర్టు జడ్జి డి. నాగేశ్వరరావు పాల్గొని మాట్లాడుతూ రాజ్యాంగంలో కార్మికుల కొరకు అనేక రకాల సంక్షేమ చట్టాలు రూపొందించడం జరిగిందని వివిధ రంగాలకు చెందిన హమాలి మరియు భవన నిర్మాణ ఆటో వివిధ రంగాలకు చెందిన కార్మికులు సంక్షేమ చట్టాలను ఉపయోగించుకొని లబ్ధి పొందాలని కోరారు. కార్మికులు ఇన్సూరెన్స్ ను ఉపయోగించుకొని మరియు డ్రైవింగ్ లైసెన్సులు ఉంచుకోవాలని కోరారు కార్మికులు తాగుడుకు బానిసలు కావద్దని పిల్లలను మంచిగా చదివించి ఉన్నత శిఖరాలకు తీసుకువెళ్లాలని కోరారు కార్మికులకు కోర్టు పరంగా ఏవైనా అవసరాలు ఉంటే నేరుగా సంప్రదించాలని ఉచితంగా న్యాయ సేవలు అందజేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా డిఎస్పీ రాములు న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు పుప్పాల లింబాద్రి లు మాట్లాడుతూ కార్మికులు మద్యం సేవించి వాహనాలను నడుపవద్దని మరియు చట్టాలను గౌరవించాలని కోరారు అనంతరం మార్కెట్ కమిటీ చైర్మన్ కోన గోవర్ధన్ సీనియర్ సివిల్ కోర్టు జడ్జి శ్రీ డి నాగేశ్వరరావు గారిని ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో డీఎస్పీ రాములు సీఐ నిరంజన్ రెడ్డి లేబర్ ఆఫీసర్ కృష్ణ సాగర్ ఎస్సైలు కిరణ్ రాజు నాయక్ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు పుప్పాల లింబాద్రి ఉపాధ్యక్షుడు రాంబాబు ప్రధాన కార్యదర్శి వేణు న్యాయవాదులు వెంకట నరసయ్య వెంకటస్వామి మన్నే గంగాధర్ జెడి సుధాకర్ స్రవంతి శంకర్ రెడ్డి శంకర్ రాందాసు శేఖర్ ప్రశాంత్ వేణు వివిధ రంగాలకు చెందిన కార్మికులు పాల్గొన్నారు

## పన్ను భారం తగ్గించాలి

**రావి కంటి పవన్ కుమార్ అసోసియేట్ ప్రెసిడెంట్ టిఆర్టిఎఫ్**



**షణ్ముఖ వెలుగు స్టేట్ బ్యూరో రాము అల్లాడి హైదరాబాదు జనవరి 18:** ఫిబ్రవరి ఒకటో తేదీన మోడీ ప్రభుత్వం పార్లమెంట్ లో ప్రవేశపెట్టే కేంద్ర బడ్జెట్ లో వ్యక్తిగత ఆదాయపు పన్ను భారం భారీగా తగ్గించి, వినియోగ వ్యయం పెంచాలని టిఆర్టిఎఫ్ అసోసియేట్ ప్రెసిడెంట్ రావికంటి పవన్ కుమార్ ప్రభుత్వాన్ని కోరారు. గత సెప్టెంబర్ త్రైమాసికం లో జిడిపి వృద్ధిరేటు రెండేళ్ల కనిష్ట స్థాయి 5.4 కి చేరిందని, ఇది ఆర్థిక వ్యవస్థకు ప్రమాద సూచిక అని, తక్షణం వ్యక్తిగత ఆదాయపు పన్ను భారాన్ని తగ్గించి, వినమయాన్ని విరివిగా పెంచాలని పవన్ కుమార్ ప్రభుత్వాన్ని కోరారు. మన దేశంలో కార్పొరేట్ టాక్స్ కంటే వ్యక్తిగత ఆదాయపు పన్ను స్లాబులు ఎక్కువ ఉండడం, మధ్యతరగతి వారిని భయపెడుతుండడం శోచనీయమని, దీనివలన మిడిల్ క్లాస్ సాలరీడ్ ఎంప్లాయిస్ తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, దీనిని నివారించేందుకు కేంద్ర ప్రభుత్వం తక్షణం 15 లక్షల ఆదాయం వరకు వ్యక్తిగత ఆదాయపు పన్ను భారం తగ్గించి వ్యయ వినిమయాన్ని ప్రోత్సహించాలని, ఇది దేశ ఆర్థిక వ్యవస్థకు శుభ సూచకమని ఈ దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని పవన్ కుమార్ ప్రభుత్వాన్ని కోరారు. ఈ సమావేశంలో టిఆర్టిఎఫ్ అధ్యక్ష, కార్యదర్శులు తుంగూరి సురేష్, గుర్రం శ్రీనివాస్ గౌడ్, విజయానందరావు, తూడూరి సతీష్ గౌడ్, గంగుల రణధీర్, కోరుట్ల రాజ్ కుమార్, మంచి కట్ల లక్ష్మీకాంత్, సమియోద్దీన్, సిరాజ్ తదితరులు పాల్గొన్నారు. రావికంటి పవన్ కుమార్ అసోసియేట్ ప్రెసిడెంట్ తెలంగాణ రాష్ట్ర టీచర్స్ ఫెడరేషన్

## చిత్తారమ్మ దేవి జాతర కు ఎలాంటి ట్రాఫిక్ సమస్యలు లేకుండా జీడిమెట్ల ట్రాఫిక్ పోలీస్ ఆంక్షలు




**షణ్ముఖ వెలుగు కుత్బుల్లాపూర్ ప్రతినిధి జనవరి 18:** జీడిమెట్ల ట్రాఫిక్ పిఎస్ పరిధిలోని గాజుల రామారం గ్రామం శ్రీ చిత్తారమ్మ దేవి జాతర సర్వోత్సవాలను దృష్టిలో ఉంచుకొని ట్రాఫిక్ రద్దీని నివారించడానికి ప్రయాణికులకు తగిన ప్రత్యామ్నాయ మార్గాలను ఉపయోగించుకోవాలని జీడిమెట్ల సీఐ మల్లేష్ సూచించారు. ఎల్లమ్మ బండ నుండి షాపూర్ నగర్ మెయిన్ రోడ్డుకు వచ్చేవాళ్లు గాజుల రామారం విలేజ్ బాలాజీ లేఔట్ నుండి హెచ్ఐఎల్ కమాన్ రోడా మేస్త్రి నగర్ మీదిగా షాపూర్ నగర్ వెళ్లవచ్చు అన్నారు.షాపూర్ నగర్ గాజుల రామారం టీ- జంక్షన్ నుండి ఎల్లమ్మ బండ వెళ్లే ప్రయాణికులు ఆగ్రా స్వీట్ హౌస్ చంద్రగిరి నగర్ బస్ స్టాప్ ద్వారకా నగర్ నుండి మహాదేవ పురం ఎల్లమ్మ బండ చేరవచ్చు అన్నారు. ఈ దారిలో భారీ వాహనాలకు అనుమతి లేదని చెప్పారు. ప్రయాణికులకు పైన పేర్కొన్న అవసరాల ఆధారిత ప్రయాణ సలహాను గమనించి పైన సూచించిన విధంగా తమ ప్రయాణాన్ని ప్లాన్ చేసుకోవాలని అభ్యర్థించారు. ప్రయాణ సమాచారం కోసం మా సైబరాబాద్ ట్రాఫిక్ హెల్ప్ లైన్ నెంబర్ 8500411111 సంప్రదించగలరు అన్నారు.

# కలమే నా ఆయుధం

# తెలుగు దినపత్రిక క్యాలెండర్ ఆవిష్కరణ





**షణ్ముఖ వెలుగు జమ్మికుంట ప్రతినిధి జనవరి 18:** కలమే నా ఆయుధం క్యాలెండర్ ను ఆవిష్కరిస్తున్న మండల తహసిల్దార్ రమేష్ బాబు, మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ ఆయాజ్ ప్రజా సమస్యలను పరిష్కరించడంలో ముందుండే పత్రిక, పేదల పక్షపాతి ప్రజా గొంతుక, అవినీతి అక్రమాలను వెలికి తీసే పత్రిక కలమే నా ఆయుధం మండల తహసిల్దార్ రమేష్ బాబు, మున్సిపల్ కమిషనర్ మొహమ్మద్ ఆయాజ్ మాట్లాడుతూ సమాజంలో జరిగే అవినీతిని అక్రమాలను నిష్పక్షపాతంగా నిజాయితీగా, నిర్భయంగా సమస్యల పట్ల అవగాహనతో అవినీతి అక్రమాలను వెలికి తీస్తున్న దినపత్రిక కలమే నా ఆయుధం అని మండల తహసిల్దార్ రమేష్ బాబు, మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ ఆయాజ్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో మండల తహసిల్దార్, మున్సిపల్ కమిషనర్ వేర్వేరుగా కలమే నా ఆయుధం దినపత్రిక నూతన క్యాలెండర్ 2025 ను ఆ పత్రిక ఎడిటర్ టంగుటూరి రాజ్ కుమార్ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. పేద బడుగు బలహీన వర్గాల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం శ్రమిస్తూ వార్త, కథనాలను ప్రచురిస్తూ ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా కొనసాగుతున్న కలమే నా ఆయుధం అని అన్నారు. ఈ పత్రికకు ఉన్నటువంటి మంచి పేరును ఇక ముందు కూడా నాణ్యమైన వార్తలు రాస్తు ఇంకా ప్రజల మన్ననలు పొందాలని అన్నారు. కార్మిక కర్షకుల సమస్యలను ఎప్పటికప్పుడు పత్రిక లో రాస్తూ అధికారుల దృష్టికి తీసుకు వస్తున్న పత్రికగా కొనియాడారు నిజాలను నిర్భయంగా సమాజానికి ఉపయోగపడే వార్తలను ప్రచురిస్తుందని అన్నారు. సమాజంలో నాలుగవ స్తంభమైన పత్రికా రంగం అని అన్నారు. అధికారులకు, ప్రజలకు మధ్య వారధిగా ఉండి ప్రజా సమస్యలు పరిష్కారమయ్యే దిశలో వార్తలు ,కథనాలు కలమే నా ఆయుధం రాయడం అభినందనీయమన్నారు. విద్యారంగ సమస్యలతో పాటు సమాజంలో ఉండే అన్ని రంగాలకు చెందిన సమస్యలను ఎప్పటికప్పుడు ప్రభుత్వము దృష్టికి తీసుకువెళ్లడం లో అగ్రగామిగా కలమే నా ఆయుధం ఉందన్నారు. ఈ పత్రికలో వచ్చే వార్తలు వాస్తవాలు గా ఉంటాయని, వార్త వస్తే అది వాస్తవమే అని ప్రజలు నమ్మే విధంగా ఉంటాయని, ఆ నమ్మకాన్ని భవిష్యత్తులో కూడా కొనసాగించి దినదినాభివృద్ధి చెందాలని వారు ఆకాంక్షించారు. ఈ సందర్భంగా పత్రిక ఎడిటర్ టంగుటూరి రాజ్ కుమార్ ను వారు అభినందించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ పాత్రికేయులు చందరాజు ,ఏ బూసి శ్రీనివాస్, ఎండి నసిరుద్దీన్, పంతాటి రవీందర్, ఎండి రషీద్, సమ్మెట సదానందం, ముద్రగడ నవీన్ కుమార్, సదానందం, రంజిత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పైపులైన్ లీకులు తో కలుషితమవుతున్న తాగునీరు

- గుక్కెడు స్వచ్ఛమైన తాగునీటి కోసం ఇబ్బందులు
- విపరీతంగా పెరుగుతున్న దోమలు
- మరమ్మతులు చేపట్టాలని కోరుతున్న గ్రామస్తులు







**షణ్ముఖ వెలుగు వనపర్తి ప్రతినిధి జనవరి 18:** వనపర్తి జిల్లా మదనా పురం మండలం తీర్మాలయాపల్లి గ్రామంలో తాగునీరు కలుషితం కావడంతో ప్రజలు అనారోగ్య సమస్యల బారిన పడుతున్నామని అంటున్నారు. రోజువారి అవసరాలకు నీటిని ఉపయోగించడం తో వివిధ రకాల అనారోగ్య సమస్యలు వస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రజలు గుక్కెడు స్వచ్ఛమైన తాగునీటి కోసం తహతహలాడుతున్నారుజి రెండు నెలలుగా వాటర్ లీకేజీ అవుతుందని అధికారులకు సమాచారమిచ్చినా నిమ్మకు నిరేత్తినట్లు వ్యవహరిస్తున్నారనీ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అధికారుల పైన సర్వత్రా విమర్శలు తలేత్తుతున్నాయి. నీటి లీకేజీ పై అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. ఒకవైపు తాగునీరు సప్లై చేసే మిషన్ భగీరథ వాటర్ పైప్ లైన్ లీకేజీ తో తాగునీరంతా వృథాగా పోతుందని సంబంధిత అధికారులు పైప్ లీకేజీ లను మరమ్మతులు చేయడంలో విఫలమవుతున్నారు.

కలుషితమైన నీటిని సరఫరా చేస్తున్నారు. ఆ నీటిని తాగిన ప్రజలకు అనారోగ్యానికి గురయ్యే అవకాశం ఉందని కోరుతున్నారు.లీకుల జరిగిన ప్రాంతంలో బురద నీటిలో పందులు,కుక్కలు సంచరిస్తున్నాయి. దోమలు విపరీతంగా పెరుగుతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.బురద నీరు పైపుల గుండా నీరు సప్లై లేని సమయంలో అదే నీరు వెళ్లడంతో వాటిని ఇంటింటికి నల్లా నీరు ద్వారా స్థానికులు త్రాగు నీరు గా వాడటంతో అనేక మంది స్థానికులు రోగాల బారిన పడుతున్నట్లు వినిపిస్తున్నాయి.ఇప్పటికైనా అధికారులు పైప్ లైన్ లీక్ సరిచేసి పరిశుద్ధమైన జలాలను అందించి ప్రజల ఆరోగ్యాలను కాపాడాలని గ్రామస్థులు వేడుకుంటున్నారు.

# రెడీ అవుతున్న ఇస్రో బాహుబలి



**బెంగళూరు :** భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) తక్కువ కాలంలో అత్యంత క్లిష్టమైన కీలకమైన ప్రయోగాలను సక్సెస్ చేసి అగ్రదేశాల సరసన నిలబడగలిగింది. ఒకప్పుడు స్పేస్ లో అద్భుతాలు చేయడం అంటే రెండు మూడు దేశాలకు మాత్రమే పరిమితం. అమెరికా, రష్యా, చైనా లాంటి దేశాలకు మాత్రమే సాధ్యమైన అనేక ప్రయోగాలను ఇప్పుడు ఇస్రో చేసి చూపిస్తోంది. నాలుగు దశాబ్దాల క్రితం అంతరిక్ష ప్రయోగాలు చేపట్టేందుకు శ్రీకారం చుట్టిన భారత్‌ను చూసి చాలా దేశాలు అవహేళన చేశాయి. అలాంటి దేశాలకు ఏమాత్రం తీసిపోని విధంగా కీలకమైన ప్రయోగాలను సొంతంగా భారత్ సక్సెస్ చేసి ప్రపంచానికి చాటింది. మ్యాన్ మిషన్ కు సిద్ధమైన ఇస్రో అందుకోసం సొంతంగా భారీ లంచ్ ప్యాడ్ ను సిద్ధం చేస్తోంది. బాహుబలి లాంచ్ ప్యాడ్‌ను ఇస్రో కొత్తగా నిర్మిస్తుంది. ఈ లంచ్ ప్యాడ్ గురించి ఇటీవల పలు ఆసక్తికర వివరాలను వెల్లడించింది.కేంద్రం ఇందుకోసం ఇప్పటికే నిధులను విడుదల చేస్తున్నట్టు ప్రకటించింది. రూ.3,985 కోట్లను మూడో లాంచ్ ప్యాడ్ కోసం ఆమోదం తెలిపింది. ఉమ్మడి నెల్లూరు జిల్లాలోని శ్రీహరికోటలో ఇప్పటికే రెండు లాంచ్ ప్యాడ్లు అందుబాటులో ఉన్నాయి. మొదటి లాంచ్ ప్యాడ్ 30 ఏళ్ల క్రితం ఏర్పాటు చేయగా రెండో లాంచ్ ప్యాడ్ 20 ఏళ్ల క్రితం నిర్మించింది ఇస్రో. అయితే భారత్ భవిష్యత్తులో చేపట్టనున్న కీలక ప్రయోగాలకు ఇప్పుడు ఉన్న లాంచ్ ప్యాడ్‌లకు మించిన కెపాసిటీతో కూడిన లాంచ్ ప్యాడ్ అవసరం ఉంది. ప్రస్తుతం ఇస్రో ప్రయోగిస్తున్న రాకెట్ల ద్వారా రెండు నుంచి నాలుగు టన్నుల బరువున్న ఉపగ్రహాలను మాత్రమే నింగిలోకి పంపగలిగే సామర్థ్యం ఉంది. ఇస్రో త్వరలో చేపట్టనున్న మ్యాన్ మిషన్ గగన్యాన్ ప్రాజెక్టు కోసం భారీ రాకెట్ ద్వారా వ్యోమ నౌకలను అంతరిక్షంలోకి పంపాల్సి ఉంటుంది. అందుకోసం అత్యంత బరువైన మాడ్యూల్ ను అంతరిక్షంలోకి పంపాల్సి ఉంటుంది. అలాగే 235 కి భారత్ అంతరిక్షంలో సొంతంగా స్పేస్ స్టేషన్ ఏర్పాటు కూడా పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది. 2040లో చంద్రుడిపై భారత్ చెందిన వ్యోమగాములు అడుగు పెట్టాలని లక్ష్యంగా ఉంది. అలాంటప్పుడు రాకెట్ బరువు కాకుండా రాకెట్ ద్వారా తీసుకెళ్లే మాడ్యూల్ దాదాపు 70 నుంచి 75 టన్నుల బరువు ఉన్న పేలోడ్ని సైతం అంతరిక్షంలోకి పంపే సామర్థ్యం గల రాకెట్లను తయారు చేయాల్సి ఉంటుంది.ఇలాంటి న్యూ జనరేషన్ లాంచ్ వెహికల్ ఇస్రో రూపొందించాలన్నీ, ఇతర రాకెట్లను ప్రయోగించాలన్నా భారీగా లాంచ్ ప్యాడ్ సామర్థ్యం కూడా పెంచాల్సి ఉంటుంది. అలాగే అంతరిక్షంలోకి వెళ్లి తిరిగి భూమి మీదకు వచ్చే స్పేస్ షటిల్ ల్యాండ్ అయ్యేందుకు ఒక రన్ వే కూడా అవసరం. ఆ రన్ వే కూడా నిర్మించేందుకు ఇస్రో ప్లాన్ చేసుకుంటుంది. తాజాగా నిర్మించనున్న మూడో లాంచ్ ప్యాడ్ అందుబాటులోకి వస్తే తక్కువ సమయంలో ఎక్కువ ప్రయోగాలు చేసేందుకు అవకాశం ఉంటుంది. ఒక్కో రాకెట్ తయారీ పూర్తయిన తర్వాత లాంచ్ ప్యాడ్ తీసుకువెళ్లి ప్రయోగం పూర్తి చేసేందుకు వారం నుంచి పది రోజులు సమయం పడుతుంది. ప్రస్తుతం రెండు లాంచ్ ప్యాడ్లు మాత్రమే ఉండగా మూడో లాంచ్ ప్యాడ్ అందుబాటులోకి వస్తే ప్రయోగాల సంఖ్య మరింత పెంచే అవకాశం ఉంటుంది. ఇస్రో ఇప్పటివరకు రూపొందించిన పీఎస్ఎల్వీ , జీఎస్ఎల్వి, మార్క్ 3 తరహా వాహక నౌకలు ఉండగా ఇటీవల ఎస్ఎస్ఎల్వి పేరుతో చిన్న తరహా రాకెట్లను రూపొందించి ప్రయోగం చేసింది. ఈ తరహా రాకెట్ల ప్రయోగం కోసం ప్రత్యేకంగా తమిళనాడులోని కులశేఖర పట్టణంలో లాంచ్ ప్యాడ్ ను ఏర్పాటు చేస్తోంది. అంటే ఇస్రో చేపట్టే రాకెట్ ప్రయోగాల కోసం మొత్తం నాలుగు లాంచ్ ప్యాడ్లు అందుబాటులోకి రానున్నాయి. ప్రస్తుతం ఏడాదికి 10 నుంచి 15 వరకు మాత్రమే ఉన్న ఇస్రో చేపట్టే ప్రయోగాల భవిష్యత్తులో 100కు మించి ఉండేలా ఏర్పాట్లు జరుగుతున్నాయి


On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT NO.51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN: 523225. Mobile: 9494177939, RNI: APTEL 16448. e-mail: rkreport9@gmail.com. E-Paper: shanmukhavelugu.com